జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రకటనల ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 18 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఈ పథకంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి



**‘పి-4 జీరో పావర్టీ’లో పౌరులంతా భాగస్వాములు కావాలని సీఎం పిలుపు**

**అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ‘ఎక్స్’లో పోస్ట్**

**పేదరికం లేని రాష్ట్రమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమన్న చంద్రబాబు**

**16 నెలల్లో లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడి**

**పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటమే నిజమైన నిర్మూలన అని స్పష్టం**

**ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాల గురించి ప్రస్తావన**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘పి-4 జీరో పావర్టీ’ (పేదరిక నిర్మూలన) కార్యక్రమంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ‘అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం’ సందర్భంగా, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో ఒక పోస్ట్ చేశారు. పేదరిక నిర్మూలన అంటే కేవలం పేదలకు ఆర్థిక సాయం అందించడం మాత్రమే కాదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. వారి ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు, ఎదుగుదలకు సమాన అవకాశాలు కల్పించి, అందరితో సమానంగా ముందుకు సాగేలా చేయడమే అసలైన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ‘స్వర్ణాంధ్ర విజన్ 2047’ ప్రధాన ధ్యేయం కూడా పేదరిక నిర్మూలనేనని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకే తమ కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచే పనిచేస్తోందని తెలిపారు. గడిచిన 16 నెలల్లో తమ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ముఖ్యమంత్రి - మిగతా3లో



## పంచరామాలు చుట్టేద్దామా!

**కార్తీక మాసం.. ప్రత్యేక టూర్ ప్యాకేజ్**

**టూరిజం డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య వెల్లడి**

**విజయవాడ**

కార్తీక మాసం సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పంచారామాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందిన కార్తీక మాసం శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివద్ధి సంస్థ ప్రత్యేక పంచారామాల టూర్ ప్యాకేజీని ప్రకటించినట్లు వెల్లడించారు. పంచారామాలు (ఐదు పురాతన శివాలయాలు) గొప్ప మత,సాంస్కృతిక వారసత్వాన్ని సూచిస్తాయని, కార్తీక మాసంలో ఈ దేవాలయాలను సందర్శించడం అపారమైన దైవిక ఆశీర్వాదాలను ఇస్తుందని భక్తులు నమ్ముతారన్నారన్నారు. భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన మరియు ఆధ్యాత్మిక, సంతప్తికర తీర్థయాత్రను అందించడానికి పర్యాటక శాఖ ప్రత్యేక టూర్ ప్యాకేజీలో శ్రీ అమరలింగేశ్వర స్వామి- అమరావతి, సోమేశ్వర స్వామి%-% భీమవరం, క్షీరారామలింగేశ్వర స్వామిం- పాలకొల్లు, భీమేశ్వర స్వామి%-% ద్రాక్షారామం, కుమారరామ స్వామి, -సామర్లకోట పంచారామ క్షేత్రాలు ఉన్నాయన్నారు. కార్తీకమాసంలో ప్రతి సోమవారం విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న టూరిజం కేంద్ర రిజర్వేషన్ - మిగతా3లో





## దివ్యాంగులపై మానవత్వం లేదా బాబూ?

- ..పాలన అంటే ఒక సార్థకత దానిని నాడు వైఎస్సార్.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో చూశారు
- అసమానతలు తొలగించి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేసింది వైఎస్ జగన్ పాలనలోనే
- మానవత్వంతో పాలన సాగించడం అనేది చూశాం
- వైఎస్సార్‌సీపీ అనేది ప్రజల్లో నుంచి వచ్చిన పార్టీ కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళుతుంది
- వైఎస్ జగన్ పాలనకు పూర్తి వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతుంది.

# ‘వడ్డెర్ల’కు మైనింగ్ లీజులు



**విధివిధానాలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు**

**ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలి**

**గనుల తవ్వకాలను శాటిలైట్, డ్రోన్ల ద్వారా చిత్రాలతో విశ్లేషించాలి**

**అమరావతి**

వడ్డెర్ల కులాలకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధివిధానాలు తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్ధిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపోందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా - మిగతా3లో



## డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు.. సుప్రీం ఆందోళన

- దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి
- సుమోటోగా తీసుకున్న ఓ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సీబీఐలకు వారి స్పందన తెలపాలి



## గాంధీనే విడిచి పెట్టలేదు, నేనెంత

- ఆర్ఎస్ఎస్‌పై నిప్పులు చెరిగిన ప్రియాంక్ ఖర్గే
- జన సమీకరణల పేరుతో సమాజాన్ని విషపూరితం చేస్తున్నారు
- మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ప్రముఖులకు ఎదురైన చారిత్రక చేదు అనుభవాలే



## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం...
# అభినందించిన సీఎం చంద్రబాబు

**జీఎస్టీ పోటీల విజేతలతో సీఎం చంద్రబాబు భేటీ**

**భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనన్న ముఖ్యమంత్రి**


**13 జిల్లాల నుంచి ఎంపికైన 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**

**జీఎస్టీ ప్రయోజనాలపై విద్యార్థుల చక్కటి అవగాహన**

**సంస్కరణల ఫలాలు అందడానికి సమయం పడుతుందన్న సీఎం**

**అమరావతి**

భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ‘సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్’ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం - మిగతా3లో



## పాక్-అఫ్గాన్ ఘర్షణలు.. ట్రెండింగ్‌లో ‘93000’

- భారత్‌కు సంబంధం ఏంటి?
- “అప్పుడు భారత్ ఎదుట.. ఇప్పుడు అఫ్గాన్ ముందు
- ‘టీమ్ 93000’ విషయంలో అప్పుడూ ఇప్పుడూ ఏమీ మారలేదు
- భారత్ సైన్యం పాక్‌ను ఓడించడంతో బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసింది

# దివ్యాంగులపై మానవత్వం లేదా బాబూ?



**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లాల అధ్యక్షుల ఆత్మీయ సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి దుర్గారెడ్డి, దివ్యాంగుల విభాగం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఆయన ఏమన్నారంటే..

దివ్యాంగులకు సంబంధించిన ప్రతి సమస్యపై వైఎస్ జగన్ క్షుణ్ణంగా తెలుసుకుంటూనే ఉన్నారు. వైఎస్ జగన్ హయాంలో నిస్సహాయులుగా ఉన్న వర్గాలకు, దివ్యాంగులకు సమాన హక్కులు కల్పించడం, అంతిమంగా దివ్యాంగులకు ఎలా లబ్ధిచేయాలని తపించారు. సాంకేతిక కారణాలతో దివ్యాంగులను ఇబ్బంది పెట్టకుండా, నిబంధనలు సరళీకృతం చేయాలని, అవసరమైన సవరణలు చేశారు. క్యాలెండర్ పెట్టుకుని జగనన్న పాలనలో ఏ నెలలో ఏం వస్తుందని సంక్షేమ లబ్ధిదారులకు హక్కుగా లభించేలా చేశారు.

..పాలన అంటే ఒక సార్థకత దానిని నాడు వైఎస్సార్.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో చూశారు. అసమానతలు తొలగించి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేసింది వైఎస్ జగన్ పాలనలోనే. మానవత్వంతో పాలన సాగించడం అనేది చూశాం. వైఎస్సార్‌సీపీ అనేది ప్రజల్లో నుంచి వచ్చిన పార్టీ కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళుతుంది. వైఎస్ జగన్ పాలనకు పూర్తి వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతుంది. ఏ రకంగా వడపోసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు సంక్షేమం అంతా తన కోసం, అయిన వారికే తప్ప నిజమైన లబ్ధిదారులకు కాదు. ఎల్లో మీడియా, ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు చంద్రబాబు చేతిలో ఉన్నాయి.

ఊత కర్రల సాయంతో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. దివ్యాంగుల విషయంలో చంద్రబాబు రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సామాజిక భద్రత అనేది లేకపోతే పేద వర్గాలు ఏమవ్వాలి. దివ్యాంగులకు పింఛన్లు అవసరమా అనే చర్చ లేవనెత్తారు చంద్రబాబు. దానికి ఎల్లో మీడియా బాకా ఊదుతోంది. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు. వికలాంగుల విషయంలో జగన్ ఏనాడు పార్టీలు చూడలేదు. వారికి ఎలా చేయూత ఇవ్వాలి, వారు ఆత్మగౌరవంతో ఎలా బతకాలి అని ఆలోచించారు. వైఎస్ జగన్ పాలన ఈ ఐదేళ్ళు కొనసాగి ఉంటే ఒక కొత్త జనరేషన్ తయారయ్యేది. ఒక మంచి వ్యవస్థలను జగన్ రూపొందిస్తే.. చంద్రబాబు దానిని కుప్పకూల్చారు. వైఎస్ జగన్ పాలనలో నాడు-నేడు పేరుతో స్కూల్స్ అభివృద్ధి జరిగితే ఇప్పుడు ఏం జరుగుతుంది. కురుపాం, తురకపాలెం ఘటనలే ఇందుకు నిదర్శనం. ఇది క్రిమినల్ నెగ్లిజెన్స్ కాదా.? ప్రభుత్వం దృష్టికి ఇవి రాలేదా..? ఇవి వైఫల్యాలు కావా..? పాలన అనేది ఒక యజ్ఞంలా వైఎస్ జగన్ భావించారు. వైఎస్ జగన్ సంక్షేమ పథకాల డెలివరీ పెడితే చంద్రబాబు లిక్కర్ షాప్‌లు, బెల్ట్ షాపులు పెట్టి లిక్కర్ డెలివరీ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా రెడ్ బుక్ పేరుతో నాశనం చేశారు. మళ్ళీ అధికారం రాదని తెలిసి చంద్రబాబు ఆయన కుమారుడు బరితెగించి వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఒక బలీయమైన శక్తిగా రూపొందింది. అందుకు ఉదాహరణే జగన్ పర్యటనలకు వస్తున్న లక్షలాది మంది జనమే. కోటి సంతకాల సేకరణలో మీ విభాగం కూడా సమన్వయంతో పనిచేయాలి. మీ పరిధిలో ఉన్నంత మేరకు వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషిచేయండి.

**కూటమి సర్కార్ దివ్యాంగులను మోసగించింది: మేరుగ నాగార్జున**

దేశ చరిత్ర లోనే దివ్యాంగులకు భరోసా, ఆత్మస్థైర్యం కల్పించింది జగనన్న పాలనలోనే. ఏపీలో కూటమి ప్రభుత్వం దివ్యాంగులను మోసగించింది. వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను ఆసుపత్రుల చుట్టు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. పెన్షన్‌ల రీవెరిఫికేషన్ పేరుతో వారికి నరకయాతన చూపుతున్నారు. చంద్రబాబు ఇదేనా మానవత్వం. చంద్రబాబు దివ్యాంగుల పట్ల నువ్వు చేస్తున్నది మోసం, దగా కాదా అని ప్రశ్నిస్తున్నాం.

**దివ్యాంగులకు ఇచ్చిన హామీ ఏంటి, ఇప్పుడు చేస్తున్నదేంటి?: పులిపాటి దుర్గారెడ్డి**

చంద్రబాబు దివ్యాంగులను నిలువునా మోసం చేశారు. దివ్యాంగుల పెన్షన్లలో కోతలు, ఆంక్షలతో వేధిస్తున్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు నువ్వు దివ్యాంగులకు ఇచ్చిన హామీ ఏంటి, ఇప్పుడు చేస్తున్నదేంటి. లక్షల మంది దివ్యాంగలకు నోటీసులు ఇచ్చి మా దివ్యాంగులను దొంగలుగా చిత్రీకరిస్తున్నావు. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశావ్. జగన్ హయాంలో తలెత్తుకు తిరిగిన మేమంతా ఇప్పుడు ఆత్మాభిమానం దెబ్బతిని బతుకీడుస్తున్నాం. అనేకమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం మీకు సమంజసమా అని నిలదీస్తున్నాం.


# సింహపురిలో సైనికుల తగువలాటలు



**నెల్లూరు :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జులందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వ కుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరి స్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచా ర్జిలంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట. కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# రాధా... ఎందుకింత బాధ

**విజయవాడ :** బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత



అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

## ఈ పథకంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతినెలా రూ. 2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 207 'అన్నా క్యాంటీన్లను' పునఃప్రారంభించి, కేవలం రూ. 5కే పేదల ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. 'దీపం 2.0' పథకం ద్వారా పేద మహిళలకు ఏడాదికి 3 వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల పిల్లలు చదువులో రాణించాలనే ఉద్దేశంతో, ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం' కింద ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. 'స్త్రీ శక్తి' పథకంతో మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు తొలి విడతగా రూ. 7,000 జమ చేశామని, మత్స్యకారులకు రూ. 246 కోట్లు, ఆటో డ్రైవర్లకు రూ. 435 కోట్లు అందించామని ఆయన తన పోస్ట్‌లో వివరించారు.

## 'వడ్డెర్ల'కు మైనింగ్ లీజులు

-మొదటిపేజీ తరువాయి

ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20%-%30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సమీక్షలో గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

## పంచరామాలు చుట్టేద్దామా!

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయం నుండి ఈ నెల అక్టోబర్ 27, నవంబర్ 03, నవంబర్ 10, నవంబర్ 17 సోమవారం తేదీల్లో బస్సులు బయలుదేరతాయన్నారు. పెద్దలకు: రూ.2,130 పిల్లలు: రూ.1,760 లు ధర ఉంటుందన్నారు. వీటితోపాటు ప్రతి శనివారం విజయవాడ నుండి వాడపల్లి వరకు ప్యాకేజీ టూర్‌ను పర్యాటక శాఖ నిర్వహిస్తోందన్నారు. బుకింగ్, ఇతర వివరాలకు 98480 07025, 84990 54422 %-% 1800 42545454 పర్యాటక శాఖ డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం... అభినందించిన సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ అంశాలపై విద్యార్థుల అవగాహన ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్




**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో జఖఎ/ఖీఖీ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

# దివంగత కర్నూలు మాజీ ఎంపీపీ డి.రాజా వర్ధన్ రెడ్డి 47 వ జయంతి వేడుకలు,



అందులో భాగంగా ఐ కాన్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చెస్ పోటీలు ఏర్పాటు చేశారు.
డాక్టర్ కె వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఈ పోటీలకు వేదికగా నిలిచింది.







**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 17** శుక్రవారం ఉదయం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు అభిమానులు,కూటమినేతలు తరలివచ్చి నివాళులు అర్పించారు. కర్నూలు నగర శివారులోని డాక్టర్ కె వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోనూ జయంతివేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ ఈవి,రమణ,కర్నూలు 19 వ వార్డు కార్పొరేటర్ పద్మలత రెడ్డి,కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డితో పాటు పుర ప్రముఖులు,కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. ముందుగా రాజా వర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజా వర్ధన్ రెడ్డి ఎంపీపీ గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, తాము ఈ స్థాయిలో నిలిచామంటే రాజ వర్ధన్ రెడ్డి కారణమని వారు పేర్కొన్నారు. చెస్ పోటీల్లో విజేతలైన వారందరికీ మెమొంటోలు అందించారు. డాక్టర్ కె వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లలను సెల్ ఫోన్ నుంచి బయటకు రప్పించి.. మెదడుకు పని పెట్టే చెస్ పోటీలకు శిక్షణ ఇప్పించడం ద్వారా పోటీల్లో పాల్గొనే తత్వం పెరగడంతోపాటు మెదడు చురుకుగా పని చేస్తుంద న్నారు. ప్రపంచ స్థాయి చెస్ పోటీల్లో రాణించిన క్రీడాకారుడు మన ఆంధ్రుడు అయిన ముకేశ్ చురుకుతనాన్ని గుర్తు చేశారు. ముఖేష్ గెలుపొందిన నగదు గురించి మాట్లాడితే ప్రతి ఒక్కరూ అవాక్ కావాల్సిన పరిస్థితి. దేశవ్యాప్తంగా ఎంతో మంది పేరుగాంచిన మాస్టర్లు ఉన్నా రన్నారు. ఇక్కడ నిర్వహించిన చెస్ పోటీల్లో 10 రాష్ట్రాల నుండి 500 మందికి పైగా తమ ఆలోచన విధానానికి పదును పెట్టి విజేతలుగా నిలిచారని చెప్పారు. 19వ వార్డు కార్పొరేటర్ పద్మలత రెడ్డి మాట్లాడుతూ రాజా వర్ధన్ రెడ్డి జయంతి.. తన జన్మదిన ఈ రోజు కావడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ కె వి సుబ్బారెడ్డి కళాశాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంత ర్జాతీయ చెస్ పోటీలు ఏర్పాటు చేయడం సంతోషదాయక మన్నారు కళాశాల లోని ఆడిటోరియంలో రెండు రోజులపాటు 500 మంది చెస్ ఛాంపియన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు అని చెప్పారు. ఇందులో వయస్సుతో నిమిత్తం లేకుండా పోటీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న వారందరూ పోటీలకు హాజరైనట్లు వివరించారు. చెస్ అన్నది ఫిజికల్ గా కాకుండా మెంటల్ క్రీడా అన్నారు. ఫిజికల్ క్రీడ ద్వారా ఫిట్నెస్ లభిస్తుందని. చెస్సు ద్వారా జీవితంలో జరిగే ఎత్తు పల్లాలు అధిరోహించేందుకు ఎంతగానో ఉపకరిస్తాయని పద్మలత రెడ్డి తెలిపారు.

# గాంధీనే విడిచి పెట్టలేదు, నేనెంత...



**బెంగళూరు:** బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే శుక్రవారంనాడు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. జన సమీకరణల పేరుతో సమాజాన్ని విషపూరితం చేస్తున్నారని, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ప్రముఖులకు ఎదురైన చారిత్రక చేదు అనుభవాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ ప్రాంగణాల్లో ఇక నుంచి ఎలాంటి సమావేశాలను నిర్వహించ రాదని కర్ణాటక మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రికి నేను లేఖ రాశాను. దానిని పరిగణనలోకి తీసుకుని ఇక నుంచి ప్రభుత్వ సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలకు సంబంధించిన కొత్త రూల్స్ అమల్లోకి తెస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఎలాంటి సమీకరణలకైనా, సమావేశాలకైనా ముందస్తుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే లీగల్ చర్యలు తీసుకుంటాం' అని ప్రియాంక్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 'ఆర్ఎస్ఎస్, బీజేపీల స్థాయీ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ఆలోచన.. అంతిమంగా మహాత్మాగాంధీ మరణానికి, బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటమికి దారితీసింది. ఇది సమాజాన్ని అత్యంత విషపూరితం చేసే ఆలోచన. మహాత్మాగాంధీ వంటి గొప్ప వ్యక్తులనే వాళ్లు లెక్కచేయనప్పుడు నేను ఎంత?' అని ఆయన ప్రశ్నించారు. ప్రధాన అంశాల నుంచి దారి మళ్లించేందుకు బీజేపీ వ్యక్తిగత దాడులకు పాల్పడుతోందని ప్రియాంక్ ఆరోపించారు. తనను వ్యక్తిగతంగా నిందించడానికి బదులు ఆర్ఎస్ఎస్ తరఫున ఎందుకు మాట్లాతున్నారో బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. 'ఆర్ఎస్ఎస్ తరఫున మాట్లాడేందుకు వాళ్లు ఎవ్వరు. ఆర్ఎస్ఎస్ తనకు తాను డిఫెండ్ చేసుకోలేదా?' అని ఆయన నిలదీశారు.

**ప్రభుత్వ అధికారుల ధిక్కారం..**

కాగా, ఆర్ఎస్ఎస్ ఈవెంట్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతున్నారంటూ ఖర్గే ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు తటస్థంగా ఉండటాన్ని తప్పనిసరి చేస్తూ కర్ణాటక స్టేట్ సివిల్ సర్వీస్ (కాండక్ట్) రూల్స్-2021ను అమలు చేయాలని సీఎంను ఆయన కోరారు. ఇది తాను పెట్టిన రూల్ కాదని, కర్ణాటక సివిల్ సర్వీస్ రూల్ అని, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సంస్థలతో సంబంధం ఉన్న ఎలాంటి కార్యక్రమాల్లోనూ పాల్గొనరాదని ఆ నిబంధన చెబుతోందని అన్నారు. అయినప్పటికీ పీడీఓలు, విలేజ్ అకౌంటెంట్లు, ఇతర అధికారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఈవెంట్లలో ప్రసంగిస్తున్నారని చెప్పారు.

**షోకాజ్ నోటీసులు**

కాగా, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వారిని సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఖర్గే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తన డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. సిద్ధాంతాలు ఉంటే ఉండవచ్చని, కానీ ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర నిబంధనలను పాటించాల్సిందేనని పేర్కొన్నారు.

# పాక్-అఫ్గాన్ ఘర్షణలు.. ట్రెండింగ్‌లో '93000'



పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే ప్రస్తుతం రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినా.. అది ఎంతవరకు కొనసాగుతుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ సమయంలో నెట్టింట్లో '93000' ట్రెండ్ అవుతోంది
%ఈ ఘర్షణల్లో భాగంగా పాక్ నుంచి స్వాధీనం చేసుకున్న ట్యాంక్‌లతో పాటు సరిహద్దు స్థావరాల నుంచి పారిపోయిన పాక్ సైనికుల దుస్తులను అఫ్గాన్ ప్రదర్శించినట్టుగా కొన్ని దృశ్యాలు వైరల్ అయ్యాయి. క్షేత్రస్థాయిలో ఎవరు గెలిచినా.. ఆన్‌లైన్‌లో ప్రచారంతో మాత్రం అఫ్గాన్ నెగ్గింది. కొందరు ఆ దేశ యాక్టివిస్టులు '93,000 %ఝుఖంం ఎవతీవఎశీఅం% 2.0' అని పోస్టులు పెట్టారు. ఆ నంబర్‌కు భారత్‌తో సంబంధం ఉంది. 1971, డిసెంబర్‌లో భారత లెఫ్టినెంట్ జనరల్ జగ్జీత్ సింగ్ అరోడా, ఇతర సైన్యాధికారుల సమక్షంలో పాక్ లెఫ్టినెంట్ జనరల్ ఆమిర్ అబ్దుల్లా నియాజీ లొంగుబాటు పత్రంపై సంతకం చేశారు. ప్రస్తుతం ఆ చిత్రాన్ని నెటిజన్లు షేర్ చేస్తున్నారు. అప్పుడు 93000 మంది పాక్ సైనికులు భారత్ ముందు లొంగిపోయారు. "అప్పుడు భారత్ ఎదుట.. ఇప్పుడు అఫ్గాన్ ముందు. 'టీమ్ 93000' విషయంలో అప్పుడూ ఇప్పుడూ ఏమీ మారలేదు. భవిష్యత్తులో భారత్ రికార్డును అఫ్గాన్ బ్రేక్ చేస్తుందేమో" అని నెటిజన్లు పోస్టులు పెట్టారు.

ఫీల్డ్ మార్షల్ మానెక్ షా వ్యూహం దెబ్బకు కంగుతిని..

1971లో తూర్పు పాకిస్థాన్‌లో మొదలైన స్వాతంత్ర్య పోరు భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. భారత్ సైన్యం పాక్‌ను ఓడించడంతో బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసింది. ఆ విజయానికి గుర్తుగా మనం ఏటా డిసెంబర్ 16న విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్నాం. అప్పటి మన ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ మానెక్ షా పటిష్ఠ వ్యూహ రచన జరిపి, విజయాన్ని భారత్ పరం చేశారు. 93,000 మందితో కూడిన పాకిస్థాన్ దళం భారత సైన్యం ముందు లొంగిపోయింది. ఈ సంఘటన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతి పెద్ద లొంగుబాటుగా చరిత్రలో నిలిచి, మన సైన్య పరాక్రమాన్ని ప్రపంచానికి చాటింది.

**పాక్-అఫ్గాన్ ఘర్షణలు..**

అఫ్గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేయగా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో గత గురువారం అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి (%ఝశ్రీఅఝఅ ఏశీఅటశ్రీఅఎ%). ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. అప్పుడు అఫ్గాన్ విదేశాంగమంత్రి భారత్ పర్యటనలో ఉండటం గమనార్హం. ఉగ్రవాదుల ఏరివేత పేరుతో తమ సరిహద్దుల్లో దాడులు చేసిన దాయాదిపై అఫ్గాన్ కూడా అదే స్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో 58 మంది పాక్ సైనికులు మరణించినట్లు తాలిబన్ నేతృత్వంలోని ప్రభుత్వం వెల్లడించింది. తర్వాత కూడా ఆ ఘర్షణలు కొనసాగాయి. భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపించింది. ప్రస్తుతానికి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది

## అన్నవరం మగనక్షత్రం ఏకాదశి ప్రత్యేక పూజ



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్వి ప్రసాద్** కాకినాడ జిల్లా అన్నవరం మగనక్షత్రం ఏకాదశి సందర్భంగా, శుక్రవారం శ్రీశ్రీశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర గారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో ఈర్ల సుబ్బారావు గారు, వేద పండితులు కలసి మళ్ళ సురేంద్ర గారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం కూటమి పార్టీ నాయకులు మిరపల నరసయ్య, మొగల్తూరు సత్యనారాయణ, కోలయియప్ప, సూరిరెడ్డి చిరంజీవి, వీరబాబు, కర్రీ సుబ్రహ్మణ్యం, ఎస్. భానుచందర్ (అఖి), కాంద్రేగుల దీనబంధు, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**దయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరిత**



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 17** కాలానుగుణంగా సంక్రమిస్తున్న జబ్బులను సకాలంలో గుర్తించడంలో దయాగ్నొస్టిక్ సెంటర్లు కీలక పాత్ర వహిస్తాయని అపోలో దయాగ్నస్టిక్ సెంటర్ మేనేజర్ డైరెక్టర్ తులసి రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మాధవి నగర్ నందు ఏర్పాటు చేసిన అపోలో దయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గౌరు చరిత హాజరై ప్రారంభించారు. డాక్టర్ శాంతి, డాక్టర్ రామచంద్ర,పురుషోత్తం రెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, ప్రభాకర్ యాదవ్,26 వార్డ్ ఇంచార్జ రవి కుమార్ చల్లా వసుంధర దేవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు రోగాల బారిన పడిన సమయంలో వారు ఎలాంటి జబ్బుకు లోనయ్యారు..? ఇలాంటి చికిత్స అందిస్తే సకాలంలో కోలుకుంటారా అన్న అంశాలను గుర్తించడంలో దయాగ్నస్టిక్ సెంటర్లు తమ వంతు పాత్ర పోషించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటి బారిన పడకుండా ప్రజలందరూ కూడా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించడం ద్వారానే వ్యాధులు దరిచేరవని ఎమ్మెల్యే సూచించారు అంతకుముందు దయాగ్నొస్టిక్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

## ఎవరైనా అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా,వారిపై చర్యలు తప్పవు...

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 17** జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా,విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శుక్రవారం తెలిపారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్ లలో టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీగారు మాట్లాడుతూ,ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. నీరు,ఇసుక,తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా,అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా,తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల దుకాణాల వద్ద అగ్నిమాపక వాహనాన్ని, అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు,వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా,అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 112 లేదా డయల్ 100 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు.. సుప్రీం ఆందోళన

డిజిటల్ అరెస్టులు ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎంచుకొన్న కొత్త పంథా ఇదే. దీని పేరు చెప్పి అవతలి వ్యక్తులను భయాందోళనకు గురిచేస్తూ.. పెద్ద మొత్తంలో సొమ్ములు కాజేస్తున్నారు. దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. తాజాగా ఈ మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సుమోటోగా తీసుకున్న ఓ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సీబీఐలకు వారి స్పందన తెలపాలని న్యాయస్థానం ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. హరియాణాలోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కి ఫిర్యాదు పత్రం రాశారు. అందులో.. తనను డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారన్నారు. రూ.కోటి ఇస్తే ఈ అరెస్టు నుంచి బయటపడొచ్చని వారు బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు చూపించి నేరగాళ్లు సొమ్ములు కాజేయడాన్ని సీజేఐతో సహా సీనియర్ న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు. అంబాలా కేసును న్యాయస్థానం సుమోటోగా తీసుకోగా.. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు సంబంధించి నకిలీ సంతకాలు, సుప్రీం, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినట్లు పత్రాలు చూపించి ఇలాంటి

# ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురం మండలం

**అక్టోబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయ్ పై జరిగిన బూటు దాడిని ఖండిస్తూ సైదాపురం లో ఆధ్వర్యం లో భారీ ర్యాలీ దళితుల పై దాడులు ను ఖండించిన దళిత సంఘాలు సైదాపురం పోలీసు స్టేషన్ లో కూలి పనులు చేసుకునే దళితుల పై నమోదు చేసిన అక్రమ కేసులు పైనా నాయకులు ఆగ్రహం దళితులపై దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని సైదాపురం సుబద్రకు,సైదాపురం ఎస్సై క్రాంతి కుమార్ లేకపోవడం తో ఇంచార్జీ గా ఉన్న కండలేరు ఎస్సై కు వినతి పత్రం అందచేత సుప్రీం కోర్టు న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన బూటు దాడికి వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయి నాయకులు ఆదేశాలు మేరకు జిల్లా,స్థానిక నాయకులు సైదాపురం లో కార్యాలయం నుండి సైదాపురం ప్రధాన రహదారిగుండా సైదాపురం పోలీసు స్టేషన్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు,ఈ సందర్భంగా నాయకులు సభ్యులు సెంటర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం జండాలను చేతబుని తమ జాతిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ కు చేరుకొని నినాదాలతో హెూరెత్తించారు, మొదట తహసీల్దార్ సుభద్ర కు అనంతరం సైదాపురం పోలీసు స్టేషన్ లో ఇంచార్జీ ఎస్సై గా వున్న కండలేరు డ్యామ్ ఎస్సై రామకృష్ణ కు దళితులపై జరుగుతున్న దాడులను వివరించి , దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు



తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నక్కినబోయి గంగాధర్ మాదిగ, మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై బూటుతో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అంత పెద్ద ఉన్నతమైన స్థానంలో ఉన్న ప్రధాన న్యాయమూర్తి మీదే దాడి జరిగిందంటే మరి సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.సైదాపురం మండలంలో అన్యం పుణ్యం తెలియని కూలి పని చేసుకుని జీవనం సాగించే దళితులపై కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. ఎంఎస్పి మండల అధ్యక్షులు కొండి పాకు వెంకటేశ్వర్లు మాదిగ, మాట్లాడుతూ రాజ్యాంగం పై జరిగిన దాడిగా అభివర్ణించారు.దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపించి. చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. మండలంలో తెల్ల రాయి అక్రమ రవాణా,దళితులపై నమోదవుతున్న అక్రమ కేసులపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యం అంటే జగన్ మద్యం అంటే బాబు

**వైద్య విద్యని కార్పొరేట్ సంస్థల అమ్ముతున్న బాబు గారు**
**గూగుల్ కంపెనీ తో రాష్ట్రానికి నష్టం తప్ప లాభం లేదు**
**అన్ని రాయితీలు ఇచ్చి గూగుల్ కంపెనీ తో రాష్ట్రానికి ఒదిగింది ఏంటి బాబు గారు**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ కాలేజీ లను తీసుకువస్తే. వాటిని ఈరోజు బాబు గారు ప్రైవేటు పరం చేస్తున్నారు అలా చేయకుండా గవర్నమెంట్ వాటిని నడపాలి కానీ ఈరోజు బాగు చేస్తున్నది ఏమిటి. వైద్యం అంటే జగన్ మద్యం అంటే బాబుగా మారింది రాష్ట్రం పరిస్థితి. ప్రజలు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరం చేయవద్దు దేవుడా అని బాబుగారికి దండం పెడుతుంటే కూడా లెక్కచేయకుండా ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైనారు దాన్ని మరిపించడానికి ఈరోజు. గూగుల్ కంపెనీ తెచ్చాము అని రాష్ట్రాన్ని ప్రజల్ని డైవర్ట్ చేయడానికి గూగుల్ కంపెనీ తెచ్చాను అని పచ్చ పత్రికల ద్వారా పచ్చ ఛానల్ ద్వారా చూపిస్తున్నారు బాబు గారు ఒక్కసారి మన పొరుగు రాష్ట్రం..కర్ణాటక పరిపాలన చూడండి గూగుల్ కంపెనీ ఏ విధంగా ఆంధ్రకు తెచ్చారో. కర్ణాటక ఐటి మినిస్టర్ ప్రియాంక మల్లికార్జున ఖర్గే ఏమన్నారు వాళ్ళ మాటల్లో మీరు విన్నారా...గూగుల్ ఏపీకి వెళ్లడానికి చాలా కారణాలు ఉన్నాయి.అక్కడి ఆంధ్ర ప్రభుత్వం వాళ్లకి (1) రూ.22,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చింది.(2) స్టేట్ లో 100% రీయింబర్స్మెంట్ ఇస్తున్నారు.(3) వాళ్లకు కేటాయించిన భూమి 25% డిస్కౌంట్‌తో ఇస్తున్నారు.(4) నీళ్లపై టారిఫ్‌లో కూడా 25% డిస్కౌంట్ ఇచ్చారు,(5) ట్రాన్స్‌మిషన్ 100% ఉచితంగా కల్పించనున్నారు.(6) కరెంటు సబ్సిడీ 50% రాయితీ కల్పించారు..ఇవన్నీ ఆంధ్ర వాళ్లు చెప్పరు..గూగుల్ కంపెనీ ఆంధ్రకు వెళ్ళింది. కానీ ఆంధ్ర పత్రికల్లో గూగుల్ కంపెనీ వచ్చింది అని మాత్రమే రాస్తారు.అన్ని రాయితీలు కర్ణాటక ప్రభుత్వం మేము ఇస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని కర్ణాటక ప్రజలు అంటారు కదా అందుకే అన్ని రాయితీలు దేశంలో ఏ రాష్ట్రము కల్పించదు. అక్కడున్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని రాయితీలు ఇచ్చి గూగుల్ కంపెనీ అక్కడ తీసుకెళ్లింది. అన్ని రాయితీలు ఇచ్చి గూగుల్ కంపెనీ తేవడం వల్ల కర్ణాటక రాష్ట్రానికి నష్టమే తప్ప ఎటువంటి లాభం ఉండదు. అందుకనే ఆ కంపెనీని మనం వదులుకున్నాం మనకు అవసరం లేదు అని కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ మల్లికార్జున ఖర్గే గారు. పూసగుచ్చినట్టు నేషనల్ మీడియాకు చెప్పారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో ఇక్కడ ఉన్న పచ్చ పత్రికలు పచ్చ మీడియా మాత్రం లోకేష్ గారు సాధించి గూగుల్ కంపెనీ తెచ్చారు అని. పేపర్లో పెద్ద పెద్ద తాటికాయంత అక్షరాలతో హెడ్లైన్లో రాస్తారు. అది ఏవిధంగా వచ్చింది ఎలా వచ్చింది అని మాత్రం రాయరు. ఆ కంపెనీ రావడం వల్ల ఆంధ్రరాష్ట్రానికి ఎంత నష్టం అని మాత్రం రాయరు పచ్చ పత్రికల వాళ్లు.అదే జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో కష్టపడి ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ ఉండాలి అని 17 మెడికల్ కాలేజీలు తెచ్చి రాష్ట్ర ప్రజలు ప్రజలందరూ విద్యతోపాటు వైద్యాన్ని కూడా ఉచితంగా అందించి రాష్ట్రప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని ఆలోచించి. తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి గారికి మంచి పేరు వస్తుందని. బాబు గారు ప్రైవేటు వ్యక్తులకు దగ్గర ముడుపులు తీసుకొని ప్రైవేటుపరణం చేస్తున్నారు.ఎక్కడైనా మేము తప్పు చేస్తున్నామని ఆలోచిస్తున్నరా చంద్రబాబు గారు. గూగుల్




కంపెనీ రావడం వల్ల రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తిలో 20 నుండి 25% గూగుల్ కంపెనీకి అవసరం వస్తుంది దీనివల్ల ఇప్పటికే కరెంటు బిల్లులు పెంచి లక్ష కోట్లు భారాన్ని రాష్ట్ర ప్రజల మీద వేశారు ఇప్పటికే బాబు గారు. మరియు రాయితుల్లో విద్యుత్ రాయితీ కూడా గూగుల్ కంపెనీ కల్పించి అంత విద్యుత్ అవసరం ఉన్న గూగుల్ కంపెనీ విద్యుత్ అందించి రాష్ట్ర ప్రజల పైన మరింత విద్యుత్ బిల్లులు పెంచి ఇంక ఎన్ని లక్షల కోట్లు ఆంధ్ర రాష్ట్ర ప్రజల పైన మోపాలని చూస్తున్నారు బాబు గారు. ఇన్ని రాయితీలు ఇచ్చి గూగుల్ కంపెనీకి తేవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒదిగింది ఏమిటి? బాబు గారు సమాధానం చెప్పాలి. అని రాష్ట్ర వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# కోటి సంతకాల యజ్ఞం గ్రామస్థాయి నుంచి ప్రజా గళం

**పార్టీ బలోపేతం కోసం సమిష్టి కృషి అవసరం శ్రీకాంత్ రెడ్డి పిలుపు**

**రామాపురం మండలం కల్పనాయుని చెరువు, నీలకంఠరావుపేటగ్రామాల ప్రజలతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి .**

**రామాపురం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువు, నీలకంఠరావు పేట గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమం, పేదల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన మహా యజ్ఞం. ఈ ఉద్యమాన్ని ప్రతీ గ్రామానికీ విస్తరించి, విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. కార్యకర్తలే పార్టీ స్థంభాలని, మీ సమస్యల్లో ఎల్లవేళలా మీ పక్కనే ఉంటాఅని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన ఆయన, ప్రతి ఇంటిలోకి ఈ ఉద్యమం చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కల్పనాయుని చెరువు, నీలకంఠరావుపేటలో కోటి సంతకాల ఉద్యమానికి విశేష ఆదరణ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల ఉద్యమం" రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువు, నీలకంఠరావుపేట గ్రామాలలో ప్రజల నుంచి విశేష స్పందనను పొందుతోంది. గ్రామస్థాయి నుంచి ప్రజల లోపల వెలిసిన చైతన్యమే ఈ ఉద్యమానికి బలంగా మారుతోంది.ఈ రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంతకం పేదల ఆరోగ్య హక్కును కాపాడే శబ్ద బాణంలా మారాలన్నారు. ఈ ఉద్యమం రాజకీయ పోరాటం కాదు



ప్రజల హక్కుల కోసం జరుగుతున్న సత్యాగ్రహం అన్నారు. కార్యకర్తలు, నాయకులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగా మమేకం.. రచ్చబండ కార్యక్రమాల సందర్భంగా గ్రామాల ప్రజలతోనూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోనూ శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగామమేకమయ్యారు. పేరుపేరునా పలకరిస్తూ, వారి అభిప్రాయాలను ఆప్యాయంగా ఆలకించారు. పార్టీని ఒక కుటుంబంగా భావిస్తూ %-% మీ అభిమానం, కష్టసుఖాల్లో ఉన్న నిబద్ధతే పార్టీ బలం అని పేర్కొన్నారు.

## జిల్లాలో కార్మిక సమస్యలు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లిన జిల్లా ఏఐటీయూసీ నాయకులు




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 17 ప్రజా జ్యోతి బ్యూరో** అక్టోబర్ 17,18 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం లో జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాల్లో పాల్గొని అన్నమయ్య జిల్లాలోని కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గంగాధర్ సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షుడు పోకూరు.మురళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలపై ఎలాంటి నిరసనలు, ఆందోళనలు చేపట్టాలన్న 24 మంటల ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలని కార్మికోద్యమాలపై పెడుతున్న నిబంధనలు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హెూంమంత్రి, డీజీపీ దృష్టికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తీసుకు పోవాలని కోరారు.జిల్లాలో కార్మికుల పరిస్థితి మాత్రం దుర్భరంగా ఉందని ప్రభుత్వ రంగంలో కాంట్రాక్టు, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు, భద్రత, లేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.పారిశుద్ధ్య, నిర్మాణ, కూలీ, అంగన్వాడీ, హెూమ్ గార్డ్, హాస్పిటల్, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు , జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ప్రయోజనాలు అందించాలని.కార్మికులపై జరిగే నిర్లక్ష్య మరణాలపై నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికుల వయస్సు ఆధారంగా తొలగింపులను నిలిపివేయాలని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాలో కార్మిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**రామాపురం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని రామాపురం మండలం ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ స్కూల్ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలకి పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా వ్యాసరచన చదువులపరంగా స్కూల్ టాపర్స్ మరియు ఇన్ - అవుట్ గేమ్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం ప్రొటక్షన్ ఆఫీసర్ వెంకట రవికుమార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు అరుణకుమారి మరియు సుజాతా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి మరియు సిబ్బంది పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ఉదయగిరి మండల కేంద్రంలోని అగ్రికల్చరల్ కాలేజి ప్రాంగణంలో జాబ్ మేళా..!

**నిరుద్యోగ యువతీ యువకులు సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**




**ఉదయగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ సారధ్యంలో గురువారం ఉదయగిరి మండల కేంద్రంలోని అగ్రికల్చరల్ కళాశాల ప్రాంగణంలో పలు కంపెనీలు, వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన యువకులు వెబ్ సైట్లింక్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. కావున మన తెలుగు దేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తమ తమ పంచాయతీలోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలియపరచి ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేలా చూడవలసినదిగా కోరడమైనది.

## టిడ్కో గృహ సముదాయాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో పాల్గొన్న కమిషనర్



**అమలాపురం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయాల్లో మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ పర్యటించారు. అనంతరం మున్సిపాలిటీ చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో పాల్గొన్నారు. కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రెయిన్‌లలో వ్యర్థాలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ చేయడం వంటి పనులు ఈ డ్రైవ్‌లో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించిన కమిషనర్ వి.నిర్మల్ కుమార్ అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈఈ కె.వి. సత్యనారాయణ, ఏఈ కె.వెంకటేష్, టిడ్కో స్పెషలిస్ట్ అధికారి డా.డి.లలిత, ఇంచార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఆకుల కుమార్ స్వామి, శానిటేషన్ ఎన్విరాన్మెంట్ మరియు ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**చాగలమర్రి అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** చాగలమర్రి మండలంలోని చాగలమర్రి మూడవ రైతు సేవా కేంద్రం నందు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మరియు శాస్త్రవేత్త సతీష్ కుమార్ ఏరువాక కేంద్రం, కర్నూలు గారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎరువులు యాజమాన్యం మరియు జీవన ఎరువుల ఆవశ్యకత గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారానే పంట పెట్టుబడి తగ్గించి మంచి దిగుబడి సాధించడంతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవడమే మన ముందు తరాలకు మనమిచ్చే బహుమతి. కేవలం రసాయనిక ఎరువులు మాత్రమే వాడకుండా పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతినకుండా మంచి దిగుబడి సాధించవచ్చును. జీవన ఎరువులు అనేవి పొడిరూపంలో లేదా ద్రవ రూపంలో ఉన్న ముఖ్యమైన ఉపయోగ కరమైన సూక్ష్మజీవులను కలిగి ఉండి విత్తనానికి కలిపి లేదా నేలలో వేసే ఎరువులు. ఈ జీవన ఎరువుల్లో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు మొక్క వేరు బుడిపెల్లోకి లేదా వేరు మండలంలోకి ప్రవేశించి మొక్కలకు అవసరమైన పోషకాలను అందుబాటులోకి తెచ్చి మొక్క పెరుగుదలకు తోడ్పడతాయి. జీవన ఎరువులను వాటి క్రియాశీలతను మరియు వాడే





విధానాన్ని బట్టి 1.నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు, 2. భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందించే సూక్ష్మజీవులు, 3. పొటాషియంను మొక్కలకు అందించేవి. జీవన ఎరువుల వల్ల ఉపయోగాలు : సాధారణంగా దిగుబడులు 10-20 శాతం వరకు పెరుగుతాయి. 20-25 శాతం నత్రజని, భాస్వరం ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు. రైతుకు ఎరువుల ఖర్చు తగ్గుతుంది. జీవన ఎరువు ధర, లాభాల నిష్పత్తి అధికంగా ఉంటుంది. జీవన ఎరువులు వాడకంలో జాగ్రత్తలు : జీవన ఎరువుల వేడి, వెలుతురు గల ప్రదేశాల్లో నిల్వ ఉంచరాదు. జీవన ఎరువులను పురుగు మందుల్లోను, రసాయనిక ఎరువుల్లోను కలిపి వాడకూడదు. జీవన ఎరువులు మరియు సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పురుగు మందుల అవశేషాలు లేని నాణ్యమైన ఆహారాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ లు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

## అనంతసాగరం గిరిజన కాలని లో ఉన్న చెక్ డ్యామ్ ను తొలగించి సమస్యను పరిష్కారం చేయండి.

**అక్టోబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** అనంతసాగరం గ్రామంలో ఉండే గిరిజన కాలని లో ఉండే వంక మీద గతంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేశారు. వంకకు అవతల,ఇవతల గిరిజన కుటుంబాలు ఉన్నాయి. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే వంకలో నీళ్లు వెళ్ళడానికి అడ్డంగా చెక్ డ్యామ్ ఉండటం వలన నీళ్లు నిలబడిపోతాయి. వంకకు అవతల ఉండే గిరిజనులు ఇవతలకు రావడానికి నీళ్లలో దిగి రావడం జరుగుతున్నది. ఆ వంకలో నీళ్లు నిలబడటం వలన విపరితమైన దోమల వలన జ్వరాలు వస్తున్నాయి. మురికి నీరు వంక లో నిలబడి ఉండటం వలన కాలనీలో అనేక మంది గిరిజనులు అనారోగ్యం పాలు అవుతున్నారు.



చిన్న పిల్లలు ఆ నీళ్లలో దిగుతున్నారు. వంక కు మధ్యలో చెక్ డ్యామ్ ఉండటం వలన గిరిజన కాలని లో అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. ఈ సమస్య మీద సిపిఎం పార్టీ గా గారికి, ఇరిగేషన్ గారి, పంచాయతీ కార్యదర్శి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇంతవరకు ఆ చెక్ డ్యామ్ సమస్యను పరిష్కారం చేయలేదు. ఆ చెక్ డ్యామ్ వలన గిరిజన కాలని లో ప్రమాదాలు జరిగితే దానికి మండల అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి తెలియజేస్తూ హెచ్చరిస్తున్నది.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్



**గుంతకల్లు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో శుక్రవారం కళాశాలలో విద్యా సంవత్సరం 2025 -26 చేరిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డా. ఎ .లక్ష్మయ్య అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల వాతావ రణానికి అలవాటు చేసుకుని ఇక్కడి వసతులను సంపూర్తి గా వాడుకొని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. విద్యార్థులు కళాశాల అందించే నాణ్యమైన విద్యతోపాటు, కోకరికులర్ కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకొని సంపూర్ణ అభివృద్ధి సాధించా లని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ముఖ్య అతిధి తెలియజేసిన విషయాలన్నీ కూడా జాగ్రత్తగా విని జీవితంలో అమలుపరిచి సర్వతో ముఖాభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ ఏ అల్తాఫ్,కే రాజశేఖర్ యం బసవరాజు,శ్రీనివాసు లు,సురేష్,వనజమ్మ పాల్గొనడం జరిగింది.

# పాలకొల్లు లో ఘనంగా జరిగిన శ్రీ కృష్ణదేవరాయు లు 496 వర్ధంతి వేడుకలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి. కొట్టి రామం. రిపోర్టర్. అక్టోబర్.17.** తెలుగు భాష , తెలుగు జాతి గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయల 496 వ వర్ధంతి వేడుకలను స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద ఉన్న "రాయల విగ్రహం" వద్ద శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ. ..రాయల పాలనలో సకల జనులు సుఖసంతోషాలతో ఉండేవారన్నారు. అస్థిరత్వంగా వున్న విజయనగర సామ్రాజ్యాన్ని సుస్థిరపరచి, విస్తరించిన రాయలు ఓటమి ఎరగని వీరాధి వీరునిగా పేరు పొందారన్నారు. శ్రీ కృష్ణ దేవ రాయల వర్ధంతి,జయంతి వేడుకలను తెలుగు రాష్ట్రప్రభుత్వాలు అధికారికంగా జరపాలని మీ అందరి తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో వక్తలుగా పాల్గొన్న యు కె ఎస్ సి గవర్నర్ పెనుమాక రామ్మోహన్,జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చినిమిల్లి వెంకట్రాయుడు,నియోజక వర్గం కన్వీనర్ వంగా నరసింహారావు, యు కె ఎస్ సి కానూరి ప్రభాకర్ ,సెక్రటరీ గుండుమోగుల వీరాస్వామి, కొట్టి భాస్కరరావు, విస్సా




సుబ్బారావు, బోనం మునసబు, రాయల యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. మండేల పణి, రాయి సూరిబాబు, కొండ్రెడ్డి సూరిబాబు,చెవాకుల నరేష్, మంగిన సాయి, పశ్యవుల రవి కుమార్, జక్కంపూడి మదన్, కర్రా నరసింహారావు మండేల రజనీ, పద్మాజీరావు, పోలీస్ నాయుడు, పద్మనాభం, పూళ్ళనాయుడు, రావి చార్వాక్, మామిడిశెట్టి శ్రీనివాస్,సంగినీడి చినబాబు, యడ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇరిగెల బ్రదర్స్



**ఆళ్లగడ్డ అక్టోబర్ ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం ఎస్ లింగందిన్నె గ్రామానికి చెందిన ఇరిగెల బ్రదర్స్ కుటుంబ అభిమాని దూదేకుల దస్తగిరి ఆహ్వానం మేరకు నంద్యాల నందమూరి నగర్ గోపిశెట్టి పద్మావతి కళ్యాణమండపం నందు తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇరిగెల బ్రదర్స్ శ్రీ ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి , ఇరిగెల రామచంద్రారెడ్డి , సుబద్రమ్మ , కలవాతమ్మ ఈ కార్యక్రమంలో ఇరిగెల అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...

**ఆళ్లగడ్డ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** వెల్త్ అండ్ హెల్త్ పేరుతో ప్రజలను నమ్మించి మోసగించిన రాజారెడ్డి మహేష్ రెడ్డి, వీరారెడ్డి వీరందరూ నాలుగు సంవత్సరాల నుండి ఈ కంపెనీ పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పుడు రీసెంట్ గా డబ్బులు పడకపోవడంతో ప్రజలందరూ బయటకు వచ్చి ధర్నాకు దిగారని గత రెండు నెలల క్రితం అనంతపూర్ లో వీరారెడ్డి పై కేసు నమోదు కాగా ఆళ్లగడ్డ డిఎస్పి విచారించగా ఇదే దొర్నిపాడు గ్రామానికి చెందిన ప్రజలు ఆయన దేవుడు మాకు ఎటువంటి ఇబ్బంది లేదు అంటూ తీసుకొని వెళ్లి మళ్లీ అప్పటినుంచి రెండు నెలల్లోనే 300 మందికి పైగా డబ్బులు కట్టించడం జరిగిందని అదేరోజు డిఎస్పి గారు ఇలాంటి మాయ మాటలు నమ్మవద్దని చెప్పగా ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. వైసిపి నాయకులు మహేష్ రెడ్డి టీడీపీలో ఉన్నారంటూ అంటున్నారు, మరి వీరారెడ్డి రాజారెడ్డి వైసీపీలో లేరా ఈరోజు మహేశ్వర్ రెడ్డి సభ్యత్వం పార్టీ నుంచి రాజీనామా చేయించడం జరిగింది మరి మీరెందుకు వైసీపీ నుంచి వారిని రాజీనామాలు చేపించలేకపోతున్నారు, అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఏదైనా ఉంటే బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అనవసరంగా ఇలాంటి వాటిని రాజకీయం చేయొద్దని తెలిపారు. మీరు నిజా నిజాలు నిరూపిస్తే మా ఎమ్మెల్యే గారు పార్టీ నుంచి రాజీనామా కైనా సిద్ధంగా ఉన్నారని మీరు నిరూపించలేక పోతే కచ్చితంగా




ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి క్షమాపణ చెప్పాలని, దీనిపై కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటామని టిడిపి నాయకులు భూమా అభిమానులు ఊరుకునేదే లేదని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలంటూ మాట్లాడుతు న్నారు, మీరు అక్కడికి వెళ్లి ఎందుకు పరామర్శించడం లేదు వాళ్ళను అని మేము ప్రశ్నిస్తున్నాము, మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజల మనిషి అని, మీరు మాట్లాడిన ప్రతి మాట అవాస్తవమేనని తెలియజేశారు. ప్రెస్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు, ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, చాగలమర్రి మండలం కన్వీనర్ కరిమద్ధ్యల నరసింహారెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, పడకండ్ల టిడిపి లీడర్ బద్రి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల



ఉద్యాన అధికారిని ఎ.శ్రీ వల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు, పోటాష్ 600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది. చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలోత్రిన్ 2 / లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5 లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియచేసారు. మామిడిలో తేనెమంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై పోరాటం

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 17 :** కుక్కునూరు వైసీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో రచ్చబండ,కోటి సంతకాల సేకరణలో కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చెయ్యటం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. పేదలకు వైద్యం మరియు విద్యా అందకుండా కూటమి ప్రభుత్వం కుట్రలను చేస్తుందని తాండ్ర రాజేష్ మండిపడ్డారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారని,కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆరోగ్య శ్రీ ద్వారా ఎటువంటి వైద్యాన్ని అందించటం లేదన్నారు. కూటమి ప్రభుత్యంలో వైద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, అందుకే ఈ ప్రభుత్వనికి బుద్ధి రావటానికి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటిసంతకాల సేకరణ చేసి గవర్నర్ ని కలవటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. 2 గాడిద రామచంద్రం,సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లేలా చంటి నాయుడు,కుచర్లపాటి చిన్న నర్సింహరాజు,వేల్పుల శ్రీను,మారపాక రాము. సోషల్ మీడియా మండల కన్వినర్ బాసిబోయిన సంతోష్,వింజరం గ్రామా ఉప అధ్యక్షులు తాండ్ర సురయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ దీక్షలకు న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతు




**గుంతకల్లు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ అభివృద్ధి కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు,పేదలు నివసిస్తు న్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం లో పాలకవర్గం పూర్తి వైఫల్యం చెందినది.పట్టణంలో ప్రధాన రహదారులు వెడల్పు చేయక పోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురి కావడం జరుగుతు న్నది.టౌన్ ప్లానింగ్ పర్మిషన్, నిబంధనలు లేకుండానే అనేక మంది భవంతులను నిర్మించు కోవడం,రహదారులను ఆక్రమించి బిల్డింగులు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ అవినీతి వలన చూసి చూడ కుండా వదిలేయడం జరుగు తున్నది.ఇండ్లు,షాపుల నుండి చెత్తను సేకరించకపోవడం, రోడ్లు కాలువల దగ్గర ఉన్న చెత్త దిబ్బలను తొలగించకపో వడం ప్రధాన రోడ్లన్నీ దుమ్ము దూళితో ఉండడం జరుగుతు న్నది.మున్సిపాలిటీ అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారకుడు మున్సిపల్ కమిషనరే ఇతని అవినీతి, బాధ్యత రాహిత్యం,నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్రంలోనే గుంతకల్లు మున్సిపాలిటీ వరస్ట్ గా ప్రభుత్వ రికార్డులలో నమోదు కావడం జరిగినది. పాలకవర్గం అత్యవసర మునిసిపల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ ని ప్రభుత్వానికి సెరెండు చేసే విధంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా కసాపురం రైల్వే మోరి దగ్గర, బళ్లారి రైల్వే గేట్ దగ్గర ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి,గుత్తి గుంతకల్లు జాతీయ రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలి,పట్టణంలో పాడైపోయిన రోడ్లన్నిటిని వెంటనే ప్యాచ్ వర్క్ లను చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యుడు రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్,భాష,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఒక సమాధి వైపు మాత్రమే కంచె వేయడం పట్ల విమర్శలు



**శిరివెళ్ల అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో ఒక స్మశాన వాటికకు సంబంధించి గత నాలుగు రోజులుగా పలు ఆరోపణలు విమర్శలు చర్చలకు దారితీస్తున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి గాని గ్రామ రెవెన్యూ అధికారి గాని ఆ పై స్థాయి అధికారి గాని ఎటువంటి అనుమతి లేకుండా స్మశాన వాటిక పేరుతో సిమెంట్ స్తంభాలు పాతి కంచెను ఏర్పాటు చేయడం పట్ల శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలో పలు విమర్శలు అనుమానాలకు తావిస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చినటువంటి స్మశాన వాటిక స్థలానికి అంతటికి మండల సర్వేయర్ లేదా గ్రామ వార్డు విలేజ్ సర్వేయర్, గ్రామ కార్యదర్శి ద్వారా నలుదిక్కుల హద్దులు ఏర్పాటు చేసి చుట్టుకొలత చూపించి కలెక్టర్ గారు మంజూరు చేసిన విస్తీర్ణానికి అంతటికి కంచె ఏర్పాటు చేయాలని ఒక సామాజిక వర్గ ప్రజలతో పాటు గ్రామస్తులు సూచించారు. అయితే ఒక సమాధి వైపు మాత్రమే ఎటువంటి అనుమతులు లేకుండా స్మశాన వాటిక పేరుతో సిమెంట్ స్తంభాలు పాతి కంచెను ఏర్పాటు చేసుకోవడం సరైన పద్ధతి కాదని బోయలకుంట్ల గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామ కంఠానికి సంబంధించిన స్థలంలో కంచే ఏర్పాటుకు ఎవరు అనుమతులు మంజూరు చేయలేదని ఏ అధికారి గానీ స్మశాన వాటిక యొక్క హద్దులు చూపి విస్తీర్ణాన్ని నిర్ధారించ లేదని గ్రామస్తులు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారు మంజూరు చేసిన స్థలానికి అంతటికి కంచె ఏర్పాటు చేసి ఉంటే ఎటువంటి అనుమానాలకు తావు ఉండదని కేవలం ఒక సమాధి వైపు మాత్రమే కంచె ఏర్పాటు చేసుకోవడం పట్ల అది స్వలాభా పేక్షన లేక అధికారుల నిర్లక్ష్య వైఖరి నా అన్నది తేలాల్సి ఉందని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. బోయలకుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు బోయలకుంట్ల గ్రామ రెవెన్యూ అధికారి స్మశాన వాటిక యొక్క విస్తీర్ణాన్ని చూపించి ఎవరైనా దాతలు ముందుకు వస్తే కంచె ఏర్పాటుకు పూల మొక్కలతో నందనవనం చేసేలా కృషి చేయాలని లేని పక్షంలో స్వలాభాపేక్షగా కొద్ది విస్తీర్ణంలో కంచె ఏర్పాటు చేసి ఉంటే తక్షణమే తొలగించాలని శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామ ప్రజలు పేర్కొన్నారు..

# సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన సాధ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.



**అక్టోబర్ 17 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తీసుకున్న చర్యలు, వెట్టిచాకిరి కార్మికులకు కల్పించాల్సిన ఉపాధి, పునరావాస కల్పనకు తీసుకున్న చర్యలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ విజయ్ కుమారరెడ్డి కమిటీసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఇటుకబట్టీలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలు, రొయ్యలు, చేపల గుంటలు, రైసుమిల్లులు, హొటళ్ల మొదల్కెన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేసి వెట్టిచాకిరి బాధితులను గుర్తించాలని, వారికి మెరుగైన ఉపాధి, సంక్షేమం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటా యన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను, కార్మికులను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేం దుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅం డ్హెచ్వో డాక్టర్ సుజాత, డిఆర్డిఎ పిడి నాగరాజ కుమారి, ఎల్డిఎం మణి శేఖర్, డిఈవో బాలాజీ రావు,ఐటిడిఎ పివో మల్లికార్జున్రెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎఎస్ఐ వై.శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన సమావేశం

**ఏమ్మిగనూరు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ):** కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ఆధ్వర్యంలో నేడు జీవన ఎరువుల అవగాహన వారోత్సవం సందర్భంగా రైతుల అవగాహన సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగం ద్వారా రసాయన ఎరువులపై ఆధారపడకుండానే పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చని, మట్టిసారం మరియు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆయన మాట్లాడుతూ జీవ ఎరువులు మట్టిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి పంటల వేరు వ్యవస్థను బలపరచి, పంటల పెరుగుదల మరియు దిగుబడిని మెరుగుపరుస్తాయని వివరించారు. జీవ ఎరువులు నైట్రోజన్, ఫాస్పరస్, పొటాష్ లభ్యతను పెంచి, మట్టిసారం మరియు తేమ నిల్వశక్తిని పెంపొందిస్తాయి. ఇవి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో మరియు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను




అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు జీవ ఎరువుల తయారీ, భద్రపరచడం, మరియు పొలంలో వాడకం గురించి వివరణాత్మకంగా వివరించారు. రైతులు చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి, కెవికె శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## యల్లమిల్లి హై స్కూల్ గ్రౌండ్ సొంత నిధులతో అభివృద్ధి చేసిన సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం)



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో హై స్కూల్ ప్లేగ్రౌండ్ పిల్లలు ఆడుకోవడానికి అనువుగా లేకపోవడంతో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) సొంత నిధులు 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆట స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆటలాడుకుంటూ శరీరాన్ని దృఢంగా చేసుకుని వారి ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా స్పోర్ట్స్ లో ఈ మండలం లో విజయాలు సాధిస్తూ ఈ గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఈ కార్యక్రమం చేపట్టానని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణం ఎస్ వి ప్యాలెస్ వీధికి చెందిన టీడీపీ నాయకుడు,కి.శే లక్ష్మీకాంత రెడ్డి కుమారుడి వివాహానికి ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.ద

## శ్రీకృష్ణదేవరాయల 497 వ వర్ధంతి వేడుకలు




**ఆళ్లగడ్డ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ వైపిపీఎం కళాశాల ఆవరణలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల 497 వ వర్ధంతి వేడుకలు తాలూకా బలిజ సంఘం అధ్యక్షుడు బాలుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘ నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు బాలుడు మాట్లాడుతూ బలిజలు ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు అంతా ఏకమై కలసికట్టుగా ఏకమై రాజ్యాధికారం చేతికి వచ్చేంతవరకు పోరాటం సాగించాలన్నారు. బలిజలు కూడా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లయ్య అధ్యక్షుడు పాంపల్లి మద్దిలేటి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎం వి ప్రసాద్, సెక్రెటరీ అర్జీ గారి నరసింహుడు, ట్రెజరర్ సిసి రామదాసు, మాజీ ఆర్మీ సిద్ధి నారాయణ నాగలవరం ఈశ్వరయ్య ఆకుల వెంకటసుబ్బయ్య అర్జీ గారి శ్రీనివాసులు కొండపేట వీరయ్య మాచాపురం బాలయ్య నల్లగట్ల రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే వరద




**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అనారోగ్య పరిస్థితులతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు 45,05,745 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఆయన క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ తానున్నానని భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రజలందరూ అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు,మైనారిటీ నాయకులు బేపారి గౌస్ బాషా,కౌన్సిలర్ కమాల్ బాషా,మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య,వద్ది ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేయండి



**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లాలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయండి. ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల పీటర్ ఈ నెల 22 నుండి నవంబర్ 12 వరకు జరగనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల పీటర్ మాట్లాడుతూ, సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య ఎడారి ద్రాక్షలా మారిందని అన్నారు. జిల్లాలోని ప్రధాన మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాలలో, విద్యార్థులు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటీఐ లేదా ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్నారు మరియు వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అనేక పోరాటాల తర్వాత సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బీసీ , ఎస్సీ , ఎస్టి హాస్టళ్లు, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంగా ఉండటం మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత పెరుగుతుండటం వాస్తవం. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు సమస్యల కోసం బస్సు యాత్ర కొనసాగిస్తున్నాం. ప్రొద్దుటూరు సంయుక్త కార్యదర్శి నాని మరియు ధనుష్,స్టెఫిన్,తౌసిఫ్ తధితరులు పాల్గొన్నారు.

# సిపిఐ దీక్షకు బహుజన సమాజ్ పార్టీ మద్దతు



**గుంతకల్లు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం నందు మున్సిపల్ కార్యాలయం ప్రక్కన సిపిఐ పార్టీ చేపట్టిన దీక్షకు గుంతకల్లు బహుజన సమాజ్ పార్టీ నాయకులు దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బి.ఎస్.పి నియోజకవర్గము ఉపాధ్యక్షు రాలు జామిని,పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి కె.పరుశు రాముడు మాట్లాడుతూ గుంతకల్లు ఎలాంటి అబివృద్దికి నోచుకోవడం లేదు గుంతకల్లు పట్టణం నుండి కసాపురం మీదుగా వెళ్ళే రోడ్డులో రైల్వే వంతెన దగ్గర రోడ్డు ఇరుకుగా ఉన్నది ప్రజలు అనేక రకమైన ఇబ్బందులు పడుతున్నారు.ఈ రైలు వంతెనపై ఫ్లైఓవర్ ను నిర్మిం చాలి అదే విధంగా బళ్ళారి రైల్వే గేటు వద్దకూడ ఇటీవల ఎక్కువసార్లు మూసి వేస్తున్నారు,అంతేకాకుండా గుత్తి గుంతకల్లు జాతీయ రహదారి పనులను అర్థాంత రంగా నిలిపివేశారు ఈ రవాదారులుగుండా ప్రజలు ప్రయాణం చేస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. గుంతకల్లు భాగ్యనగర్ నందు మైనారిటి పిల్లల చదువుల కోసం గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ఉర్దూ స్కూలు ఇంత వరకు ప్రారంభించకపోవడం ఈ కూటమి ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి సిగ్గుచేటు గత ప్రభుత్వ హయాంలో బహుజన సమాజ్ పార్టీ ఇవి సమస్యలపై రిలే నిరాహార దీక్షలుచేయడం జరిగింది. మరియు కసాపురం రోడ్డుపై ఫ్లై ఓవర్ ఏర్పాటును గురించి డిఆర్ఎం ని కూడ కలవడం జరిగింది మాజి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మేము నిర్వహించిన నిరాహారదీక్ష శిభిరానికి వచ్చి ఉర్దూస్కూలు ప్రారంభోత్సవం చేస్తామని మాట ఇవ్వడం జరింగింది. అని తెలియజేస్తూ ఈ సమస్యల పట్ల ఇసుమంతు ప్రయత్నం చేయలేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఇదే విధంగా కొనసాగుతూఉంటే మరింతతీవ్రతరం సామూహి కంగా లేదా బహుజన సమాజ్ పార్టీ నే మరిన్ని ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ వెంటనే ఈ ప్రధానమైన సమస్యలను కూటమి ప్రభుత్వానికి నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పట్టణ ఇంచార్జ్ విల్సన్, పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షురాలు సాహిదా బేగం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్ పరశురాముడు,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి



**అక్టోబర్ 17 నెల్లూరుజిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి.** ఇందు కూరుపేట సి హెచ్ సి కి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ అందచేసిన రెడ్డి ల్యాబ్స్. కోవూరు నియోజకవర్గ అభివృద్ధిలో రెడ్డి ల్యాబ్స్ భాగస్వామ్యం కావాలి. నేను, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చాం. ఎమ్మెల్యే అయ్యాక విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాం. త్వరలో ఉదయగిరి నుంచి ఉచిత కంటి పరీక్షల కోసం విపిఆర్ నేత్ర ప్రారంభించ బోతున్నాం. తీరప్రాంత వాసులకు వైద్య సేవలందించే మైపాడు పి హెచ్ సి ని 3 కోట్ల 50 లక్షల ఫండ్స్ తో ప్రారంభించ బోతున్నాం. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో రెడ్డి ల్యాబ్స్ వారు అందచేసిన ఫిజియోథెరఫి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఇందుకూరు పేట ప్రభుత్వ హాస్పిటల్ కు అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించాలని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. విపిఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిథిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపి వేమిరెడ్డి గారి సహకారంతో 3 కోట్ల 50 లక్షల నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వెల్లడించారు. ఇందుకూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఎమ్మార్వో గోపి కృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర బాబు, ఇందుకూరుపేట సిహెచ్సి సూపర్ ఇండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం..

**భారతదేశ ప్రముఖుల**

**చిత్రపటాలను బహుమతిగా అందజేసిన ప్రధానోపాధ్యాయులు**



**చాగలమర్రి, అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రమైన చాగలమర్రి ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాల , కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో ఐ సి డి ఎ స్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికగా నాతోనే మార్పు అనే అంశంపై, అంతర్జాతీయ బాలిక దినోత్సవం గురించి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శివలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న కుమారి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థి నులకు దేశభక్తి గల ప్రముఖ నాయకుల చిత్రపటాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలురకు దీటుగా బాలికలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన అనేక ఆరోగ్య సంబంధమైన ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అలా చేసిన వారికి, పెద్దలకు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. లైంగిక వేధింపులకు గురైతే ఫోక్సొ ఆక్ట్ ద్వారా చట్టం శిక్ష విధిస్తుందన్నారు. ఎవరైనా బాలురు వేధిస్తే ఎదిరించాలని అభయమిచ్చారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని సూచించారు. నేటి బాలలే రేపటి మహిళలు క్రమశిక్షణతో విద్యాలయంలో విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యువనేత ఆధ్వర్యంలో సహస్త్ర మొదటి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్న కుటుంబ సభ్యులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యాసపురం తేజ– శేశికళ కూతురు సహస్ర(1) మొదటి జన్మదిన శుభాకాంక్షలు రాయలసీమ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమిద్యాల వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, శివకుమార్, సంఘమేష్, గోపాల్ రెడ్డి,చభాల వంశీ,రాకెట్ల కుళ్ళాయిస్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, ఎంఎం హళ్లి కె.ఎర్రి స్వామి,ధనుంజయ,మురళి,కొర్రకోడు ప్రశాంత్, జయపురం మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో టీడీపీలోకి చేరికలు

**తెలుగుదేశం పార్టీలో చేరిన వెంకటాచలం మండలం సర్వేపల్లికి చెందిన 23 కుటుంబాలు**



**అక్టోబర్ 17 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆత్మీయ ఆహ్వానం పలికిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.పాత, కొత్త నాయకులు అందరూ కలిసి గ్రామాల అభి వృద్ధికి కృషి చేయాలని సోమిరెడ్డి పిలుపు టీడీపీలో చేరిన వారిలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, పొనకా రఘురామిరెడ్డి, యల్లసిరి విజయభాస్కర్ రెడ్డి, యల్లసిరి జగదీష్ రెడ్డి, తురకా సుబ్బారావు, బొచ్చు ప్రసాద్, బొచ్చు రమణి, ఈగా వెంకటేశ్వర్లు, దేగా కొండయ్య, షేక్ మస్తాన్, తదితరులు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ



**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ గుండాల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పాత బస్టాండ్ సర్కిల్లో ఉన్నటువంటి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైన దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరి మండల తాసిల్దార్ గంగయ్య కి భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల గ్రామ కమిటీ నాయకులు బాలయ్య మాదిగ, ఓబులేష్ మాదిగ, చెవుల భాస్కర్ మాదిగ, శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో బాగంగా మొక్కలు నాటిన ఆర్టీడి విద్యార్థులు



**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో 50 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను హైస్కూల్ విద్యార్థులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జరగాలంటే తప్పకుండా మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత మనమందరం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి విజయ్ కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కళాశాల ఎస్ఎస్ వాలంటీర్స్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు.

**ఎంపీడీవో భాగ్యలక్ష్మి.**



**రుద్రవరం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సచివాలయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలన్నారు. గ్రామంలో మంచినీటి సరఫరా లో నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. సచివాలయం సంబంధించిన పలు రికార్డులను ఆమె తనిఖీ చేశారు. అనంతరం పారిశుద్ధ్యము, డోర్ టు డోర్ గార్బేజ్, ఎస్ డబ్ల్యూ పిసి, మరియు అన్ని సర్వేలను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం విద్యార్థులకు శుభ్రంగా వడ్డించాలని ఏజెన్సీ సూచించారు.ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి పాములేటి, మాజీ సర్పంచ్ నంద్యాల నారాయణరెడ్డి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని ఈనెల 21 నుండి రిలే నిరాహార దీక్షలు



**గుంతకల్లు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం నందు కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని ఈనెల 21 నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షులు బెలగంటి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గుంతకల్లు పట్టణ క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక వృత్తిదారుల కార్యాలయం నందు పట్టణ ఉపాధ్యక్షుడు అజయ్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి సూరి మాట్లాడుతూ సాంప్రదాయ మంగళ వృత్తిని బ్రతికించాలని భవిష్యత్తులో కార్పొరేట్ మంగళ షాపులు ఇతర మతాలవారు ఇతర కులాల వారు మన మున్సిపా లిటీ పరిధిలో నిర్వహించ రాదని,పట్టణ లోని అన్ని వృత్తుల వారిని. దళిత ప్రజా సంఘాల వారిని అన్ని రాజకీయ పార్టీ నాయకులను సహకారంతో కార్పొరేట్ మంగళ షాప్ లు తొలగించా లని గత 45 రోజుల నుండి అనేక రూపాలలో కౌరవృత్తి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న మా సమస్య పరిష్కారం కావడం లేదు ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు కావున ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మా కష్టాలను బాధలను అర్థం చేసుకుని కార్పొరేట్ షాపులను తొలగిస్తారని నమ్మకంతో ఈ రిలే నిరాహార ఈనెల 21న మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం దగ్గర దీక్షలు చేస్తున్నాము ఈ దీక్షలకు అన్ని దళిత ప్రజా సంఘాలు మరియు రాజకీయ పార్టీలు వృత్తి సంఘాలు. మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మాకు అండగా ఉండాలని కోరారు .ఈ సమావేశంలో సాయి, శివ, మురళి, శంకర్, నవీన్, అంజి ,రమేష్, సురేంద్ చంద్ర, సురేష్, సోమశేఖర్, మధు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# నకిలీ మద్యంపై పోరాటమే”

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత.




**అక్టోబర్ 17 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా, కూటమి ప్రభుత్వం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి డైవర్షన్ పాలిటిక్స్ కు పూనుకోవడం దారుణం. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితులు ప్రభుత్వానికి తెలిసినా, మొక్కుబడిగా కొందరిపై కేసులు నమోదు చేసి సరిపెట్టుకుంటున్నారు. నకిలీ మద్యం కేసులో బయటపడిన తెలుగుదేశం నేతలను పార్టీ నుండి సస్పెండ్ చేసి చంద్రబాబు చేతులు దులుపుకున్నారు. నకిలీ మద్యం తయారీలో ప్రధాన పాత్రదారులను కూటమి ప్రభుత్వం రక్షించే ప్రయత్నం చేస్తుంది. నకిలీ మద్యం కేసును కూటమి నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం హాస్యాస్పదం. రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణమైన నకిలీ మద్యం కేసును సిబిఐ విచారణ కోరకుండా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సిట్ అధికారులు చేత చేయించడంతోనే కేసును కూటమి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి. లేని నకిలీ మద్యం స్కామ్ పై సిట్ విచారణ జరుగుతున్నా, కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఎందుకు అరికట్టలేకపోతుంది. సిట్ విచారణ పేరుతో కేసులో సంబంధం లేని జోగి రమేష్ గారిపై కేసును ఆపాదించడం సరికాదు. జోగి రమేష్ గారు ఎటువంటి తప్పు చేయలేదని ప్రమాణం చేయడానికి సిద్ధపడినా, కూటమినేతలు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నకిలీ మద్యంపై వార్తలు రాసే మీడియాపై కూడా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది. సాక్షి మీడియా ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ, నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకొని కేసులు పెట్టి, విచారణ పేరుతో నానా యాగి చేస్తున్నారు. మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని ప్రధాన పాత్ర పోషించే మీడియాపై కూటమి ప్రభత్వపు చర్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఖండిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారిపై అవాస్తవాలు ప్రచురించే తమ అనుకూల మీడియాను విడిచిపెట్టి, నిజా నిజాలు నిగ్గు తేలుస్తూ, ప్రజలకు వాస్తవాలు తెలియజేసే సాక్షి లాంటి మీడియాపై కూటమి ప్రభుత్వం పక్షపాత ధోరణితో ప్రవర్తిస్తుంది. నిజాలను బయటపెట్టే సాక్షి మీడియా కృషిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించకుండా, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు నిర్వహిస్తూ, రాష్ట్రం మొత్తం మద్యం ఏరులై పారుతుంది. కూటమి ప్రభుత్వం ఆదాయమే లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. రాష్ట్రంలో మహిళలు భయాందోళన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో నకిలీ మద్యం తయారీ ఒక కుటీర పరిశ్రమగా తయారైంది. నకిలీ మద్యం మన రాష్ట్రంలో తయారయ్యి పక్క రాష్ట్రాలకు కూడా సరఫరా చేస్తుంటే, ప్రభుత్వం ఎందుకు నిరోధించడానికి చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి మద్యం షాపులో నాలుగు మద్యం బాటిళ్లలో ఒక నకిలీ మద్యం బాటిల్ అమ్ముతుంటే, అధికారులు ఎందుకు గుర్తించి, ప్రజల ప్రాణాలను కాపాడలేకున్నారు. జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో లిక్కర్ పాలసీలో మొత్తం ప్రభుత్వమే మద్యం షాపులను నడిపింది. ఎక్కడ ఎటువంటి బెల్టు షాపులు నిర్వహించకుండా నిరోధించారు. ప్రతి మద్యం బాటిల్ మీద క్యూఆర్ కోడ్ పొందుపరచడం ద్వారా నకిలీ మద్యం బారిన పడకుండా ప్రజలను రక్షించారు. సెబ్ ను ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అవకతవకలు జరగకుండా నిత్యం తనిఖీలు చేయించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజల సంక్షేమం గురించి పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంతో పేదలకు వైద్య విద్యను దూరం చేయడంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని నకిలీ మద్యం ద్వారా క్షీణింపజేస్తుంది. కూటమి ప్రభుత్వ పాలనంతా, కక్ష సాధింపు చర్యలు, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, దాడులు చేయించడంతో సరిపోయింది. ఇకనైనా కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రజల సంక్షేమం గురించి ఆలోచన చేయాలి.రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టడంతో పాటు, నకిలీ మద్యంపై సిబిఐ విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తాం. పాల్గొన్న రాష్ట్ర జోనల్ విభాగం మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీ గారు, నెల్లూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కాకుటూరు లక్ష్మీ సునంద గారు, నెల్లూరు నగర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తనుజా రెడ్డి గారు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమాదేవి గారు, తదితరులు.

# పత్రికా స్వేచ్ఛపై దాడులను ఆపాలి

: బద్వేల్ జర్నలిస్టు యూనియన్ నిరసన



**గోపవరం అక్టోబర్17( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ అల్లూరి వెంకటేష్)** శుక్రవారం నాడు బద్వేల్ ఆర్డీవో కార్యాలయం లో సోదాల పేరుతో పోలీసులు పత్రిక స్వేచ్ఛపై చేస్తున్న దాడులను ఆపాలని బద్వేల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాలవారు కోరారు. అందుకు నిరసనగా బద్వేల్ ఆర్డీవో కార్యాలయంలో సీసీ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భూమిరెడ్డి వెంకటేష్ సుదర్శన్ రెడ్డి జానీ.రమణ మాట్లాడుతూ సాక్షి కార్యాలయం హైదరాబాదులో సోదాల పేరుతో దాడులు చేయడం, ఎడిటర్ ధనుంజయ రెడ్డికి.నెల్లూరు బ్యూరోకు నోటీసులు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా విలేకరులు ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు, న్యూస్ ఛానళ్లు ప్రజా సమస్యలపై ఎంతో బాధ్యతతో పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా ప్రజా సమస్యలకు ప్రజా గొంతై పనిచేస్తున్న విలేకరులను ప్రజా పత్రికలను గొంతు నొక్కి నిజాన్ని అబద్ధంగా మార్చడం కోసం సోదాల పేరుతో ఇబ్బంది పెట్టడం నిజాన్ని నిర్భయంగా రాస్తున్న విలేకరుల గొంతు నొక్కడం పత్రికా స్వేచ్ఛను హరించడమే తప్పు. సోదాల పేరుతో చేస్తున్న పూర్తి కుట్రపూరితమైన ఘటన అని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వాలు తమ తప్పులను ప్రజలకు తెలిసేలా బహిర్గతం చేస్తున విలేకరుల మీద బ్యూరో మీద అక్కసుతో తప్పుడు కేసులు బనాయించడం, దాడులు చేయడం, నోటీసులు ఇచ్చి బెదిరించడం శోచనీయమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేవేనని తెలిపారు. ఇప్పటికైనా పత్రికా స్వేచ్ఛపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మోహన్ కృష్ణ, శేఖర్ రెడ్డి, రాజా, వెంకటేష్,వి.వి, రమణ అల్లూరి వెంకటేష్ చాన్ బాషా.రాజు. కిషోర్. .ప్రజా సంఘ నాయకులు. బాలు, చంద్రపాల్, చంద్రశేఖర్ తదితర పాల్గొన్నారు

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చొరవతో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని రోడ్లకు మరమ్మత్తులు.



**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** సోషల్ మీడియా ద్వారా వచ్చిన ప్రజా సమస్యల కథనంపై వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, ప్రజల కష్టాలను పరిష్కరించడంలో తన కృషిని మరోసారి చాటారు. “ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తాను” అని ఇచ్చిన మాటకు అర్హత చాటుతూ, ఏ సమస్యకైనా పరిష్కారం కలిగించే విషయంలో ఆయన చూపిన పట్టుదల అభినందనీయం. కమలాపురం ప్రజల పట్ల ఆయనకున్న మక్కువను మాటల్లో వ్యక్తపరచడం సాధ్యం కాదు. ఆయనే కాదు, ఈ కార్యక్రమంలో తన సహకారం అందించిన కంకర సుబ్బారెడ్డి కీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. మా యువత తరపున మరియు కమలాపురం ప్రజల తరపున ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.

## భీమా ఏజెంట్లు గా అవకాశం

**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** తపాలా శాఖలో భాగమైన తపాలా జీవిత భీమా మరియు గ్రామీణ తపాలా జీవిత బీమా డైరెక్ట్ ఏజెంట్లుగా ప్రొద్దుటూరు డివిజన్ (ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, వేంపల్లి, దువ్వూరు,కొండాపురం, పెండ్లిమర్రి, వల్లూరు, కమలాపురం, ఎర్రగుంట్ల) లోని ప్రాంతాలలో పనిచేయుటకు దరఖాస్తులు చేసుకోవాలని తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత భీమా డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎసెస్సీ, ఆధార్, పాన్ కార్డు, 2 ఫోటోలతో ఆసక్తి గల అభ్యర్థులు 24 వ తేదీ స్థానిక మున్సిపల్ ఆఫీసు దగ్గర వున్న తపాలా సూపరింటెండెంట్ వారి కార్యాలయం ప్రధాన తపాలా కార్యాలయంలో ఉదయం 10. గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని వివరించారు. ఎంపిక చెయ్యబడిన ఏజెంట్లు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద 5000 రూపాయల రీఫండబుల్ డిపాజిట్ చేయాలని సూచించారు. ఎంపిక చెయ్యబడిన ఏజెంట్లకు, వారు చేయు పాలసీలకు ప్రభుత్వం నిర్ణయించిన కమీషన్/ఇన్సెంటివ్ చెల్లించుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తపాలా సూపరింటెండెంట్ వారి కార్యాలయం, ప్రధాన తపాలా కార్యాలయం నందు కానీ, 8498977463 నెంబర్ ను కానీ సంప్రదించాలని తెలిపారు.

## ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై తనిఖీలు నిర్వహించి నిబంధన విరుద్ధంగా నడుచుకుంటూ వాటిపై చర్యలు తీసుకోవాలి



**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఌమైదుకూరు నియోజకవర్గం వ్యాప్తంగా నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ఆర్ఎంపి క్లినిక్ సెంటర్ లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహలు తెలిపారు. శుక్రవారం నాడు మైదుకూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ నియోజవర్గంలో నిబంధనలు విరుద్ధంగా అర్హత లేకుండా డాక్టర్లు అని పేరుతో ఆర్ఎంపి క్లినికల్ నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం చేస్తున్నారన్నారు. నిబంధనలో ప్రకారం నిర్వహించకుండా ఇంజక్షన్లు,సెలైన్ బాటిల్ వంటివి ఇస్తూ మెడిసిన్స్ రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. పేద మధ్యతరగతి చెందినటువంటి ప్రజలు తక్కువ ఖర్చుతోందని ఆర్ఎంపి కనెక్ట్ సెంటర్ల దగ్గరకు వస్తే చిన్నపాటి జ్వరానికి టెస్టుల పేరుతో దయాగ్నస్టిక్స్ సెంటర్లతో మాట్లాడుకుని వేల రూపాయల డబ్బులు గుంజుతున్నారన్నారు. మైదుకూరులో ఈరోజు కడప రోడ్డులోని క్లినిక్ సెంటర్లో చికిత్స చేయించుకుంటూ మహిళ మృతి చెందిన సంఘటన చూశామన్నారు. ఇటువంటి సంఘటనలు నియోజకవర్గంగా చాలా వరకు జరుగుతున్నాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుట్టగొడుగుల వేధిస్తున్న ఆర్ఎంపి క్లినిక్ సెంటర్లను కట్టడి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కనీసం వారిపై చర్యలు తీసుకుంటే పరిస్థితి కనపడటం లేదన్నారు తాత్కాలికంగా నోటీసులు ఇచ్చి వెళ్తున్నారు తప్ప నిబంధన విరుద్ధంగా నడుస్తున్నటువంటి క్లినిక్లపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా క్లినిక్ సెంటర్లపై తనిఖీ నిర్వహించి నిబంధన విరుద్ధంగా నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గుత్తి పట్టణంలో స్వీటీ సేవియర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో క్రీస్తుశేషులు చంద్రగిరి బాల నారాయణ యాదవ్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమంగుత్తి



**ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 17** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కొత్తూరు స్వీటీ సేవియర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో క్రీస్తుశేషులు చంద్రగిరి బాల నారాయణ యాదవ్ వర్ధంతి నందు సందర్భంగా వైసీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ అనాథ ఆశ్రమంలో పిల్లలకు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మా మామగారు బాల నారాయణ యాదవ్ యాదవుల ప్రెసిడెంట్ గా తనదైన శైలి ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. మా మామగారు వర్ధంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మా మామ గారి ఆత్మ శాంతి చేకూరుతుందని పరలోకం నుంచి ఈ సేవా కార్యక్రమాలు చూస్తుంటారని ఆశిస్తున్నాం తెలియజేశారు స్వీటీ సేవియర్స్ చారి టేబుల్ ట్రస్ట్ నందు అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్ని దానాలు కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చంద్రగిరి రాధా యాదవ్, నంద్యాల కృష్ణయ్య, బాలరవి యాదవ్, రామంజిరెడ్డి, కోత్తపల్లి కేశవ, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి.




**వరికుంటపాడు అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి సంతోష్)** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర అన్నారు. శుక్రవారం వరికుంటపాడు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన ఎంపీడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యుడు రావెల నాగేంద్ర, వైస్ ఎంపీపీ వన్ చంచల మధు,వైస్ ఎంపీపీ టు దేవన బోయిన మధు, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారుల ను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ, అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పు బట్టారు.సమావేశానికి కొంతమంది అధికారులు సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ ఏపీవో ఆజాం ఖాన్ తమ శాఖ పనితీరు సభకు తెలియజేస్తుండగా వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జాబు కార్డులో ఉన్న లబ్ధిదారులకు ప్రతి ఇంటింటికి వెళ్లి ఈకేవైసీ చేయడం ద్వారా లబ్ధిదారులకు అంతకుముందు ఉన్న పెండింగ్ బకాయిలు తమ అకౌంట్లో జమవుతాయా లేదా లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకొచ్చారని ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం కావాలని కోరారు. అలాగే గ్రామ సర్పంచికి సమాచారం తెలుపకుండా గత ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ని ఎప్పుడు తొలగించారు, కొత్త ఫీల్డ్ అసిస్టెంట్ ని ఎప్పుడు నియమించారంటూ ప్రశ్నించగా వెంటనే ఏపీవో ఆజాం ఖాన్ స్పందిస్తూ 2025లో కేంద్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఆ జీవోలో గ్రామ సర్పంచ అనుమతులు లేవని, ఎంపీడీవో, ఏపీవో అనుమతుల వరకే ఉన్నాయని తెలిపారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ ని ఎవరైనా నియమించలేదని సీనియర్ మీటిగా ఉపాధి హామీ పని కుంటూ పడకుండా సజావుగా పని జరిగే నిమిత్తం నియమించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా చేసిన అనంతరం కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్ గా చంచల దిలీప్ కుమార్ నియమించడం జరిగిందని అన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తమకు అందజేస్తామని తెలియజేశారు. గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం గురించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.

# సీజేఐ గవాయ్ పై దాడి హేమనియమైన చర్య పందిటి అంబేద్కర్ మాదిగ.






**వింజమూరు,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పిస్ ఎంఎస్పీ మండల ఇన్చార్జీ గోచిపాతల ఆనంద్ రావుమాదిగ,వింజమూరు టౌన్ లోని బంగ్లా సెంటర్ నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం ఈ సందర్బంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై బూటు విసిరేసిన తోటి న్యాయవాధి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. అత్యున్నత ,న్యాయస్థానంలో పనిచేస్తున్న ఓ దళిత న్యాయమూర్తి పై ఇలాంటి ఘటన జరగడం హేమనియమైన చర్య అని వారు,మండిపడ్డారు. గవాయి పై దాడి చేసిన రాకేష్ కిశోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు భవిష్యత్ లో మందకృష్ణ ఆదేశాలతో ఏ కార్యచరణ ఇచ్చిన సిద్దంగా ఉన్నామని వారు తెలిపారు అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ,ఎక్స్ ఎంపీటీసీ రొడ్డా కొండయ్య,అంకి పెద్దయ్య, మొలబంటి సుధాకర్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ,చెంచల రాకేష్ మాదిగ, వర్ల తిరుమలేష్ మాదిగ,మొలబంటి మాల్యాద్రి, గంగపట్ల పెంచలరావు మాదిగ,అంకి చిన స్యాముల్ మాదిగ, జి మధు మాదిగ,ఎ పెద సుబ్బరాయుడు,జి ఏసు మాదిగ,ఆర్ ఇస్రాయల్ మాదిగ,ఎం రాఘవేంద్ర,జి మాదవ,ఎం,రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీనాయుకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపన్నులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి.





**కోవూరు అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)**– ఇందుకూరుపేట సి హెచ్ సి కి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ అందచేసిన రెడ్డి ల్యాబ్స్.... – కోవూరు నియోజకవర్గ అభివృద్ధిలో రెడ్డి ల్యాబ్స్ భాగస్వామ్యం కావాలి...– నేను, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చాం... – ఎమ్మెల్యే అయ్యాక విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాం... – త్వరలో ఉదయగిరి నుంచి ఉచిత కంటి పరీక్షల కోసం విపిఆర్ నేత్ర ప్రారంభించ బోతున్నాం...! – తీరప్రాంత వాసులకు వైద్య సేవలందించే మైపాడు పి హెచ్ సి ని 3 కోట్ల 50 లక్షల ఫండ్స్ తో ప్రారంభించ బోతున్నాం... – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రెడ్డి ల్యాబ్స్ వారు అందచేసిన ఫిజియోథెరఫి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఇందుకూరు పేట ప్రభుత్వ హాస్పిటల్ కు అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించాలని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. విపిఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిథిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపి వేమిరెడ్డి గారి సహకారంతో 3 కోట్ల 50 లక్షల నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వెల్లడించారు. ఇందుకూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఎమ్మార్వో గోపి కృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర బాబు, ఇందుకూరుపేట సిహెచ్సి సూపర్ ఇండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి...!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి న్యూస్)** భారత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు దర్శగుంట సీనయ్య ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లకు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తమ నిరసనలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 23వ తేదీ చలో అమరావతి కార్యక్రమాన్ని చేపట్టనున్నమని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్చిగుంట సీనయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, భాను, సునీల్, శ్రీకాంత్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి న్యూస్)** ఆవాజ్ బుచ్చిరెడ్డిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దామరమడుగు లోని హైస్కూల్ నందు భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా 8,9,10 విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. 72 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఓ వెంకటేశ్వర్రావు , ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ సా, షేక్ రసూల్, మదన్ మోహన్, రమాదేవి, పద్మ వతి, మల్లీ కార్జున, అక్బర్ వారి పర్యవేక్షణ లో వ్యాసరచన పోటీలో నిర్వహించడం జరిగింది. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, మండల కార్యదర్శి షేక్ మునీర్, మండల ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, సహాయ కార్యదర్శి షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి 10 వేళ రూపాయలు ఆర్థిక సాయం చేసిన ...!

**టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణరెడ్డి...!**



**కలిగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** కలిగిరి మండల తూర్పు దూబగుంట గ్రామ ఒకే కుటుంబానికి చెందిన చవలమూడి బాబు,మమత, విభ, రోడ్డు ప్రమాదంలో మరణించగా కలిగిరి మండల పార్టీ కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేలలి రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. నాయకులు కొప్పర్తి హజరత్ రెడ్డి, పిచ్చపాటి చలపతి, సాధనాల కొండప నాయుడు, కొప్పోలు కొండలరావు, గునుపాటి, రవీంద్ర రెడ్డి చవలమూడి మాధవ, పెద్దన్న కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చుంచులూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం...!

**మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు చుంచులూరు ఉపకార ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో...**




**మర్రిపాడు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం మరియు ఉపకార ట్రస్టు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరమునకు గ్రామ సర్పంచ్ చీలపోగు చామంచయ్య మరియు వారి బంధువులు సన్నిహితులు అయినా వెంకటేష్ నవీన్ నరసింహారావు మహేష్ బాలసుబ్బయ్య వెంకయ్య స్వామి పాల్గొన్నారు, స్కూల్ హెడ్మాస్టర్ రత్తయ్య, వెంకటేశ్వర్లు స్టూడెంట్స్ పాల్గొని బాగా సహకరించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు రక్తపోటు షుగర్, హృదయ సంబంధిత వ్యాధులు, మరియు క్యాన్సర్ స్కానింగ్ చేయించుకొని ఇతర సాధారణ వైద్య సేవలు ఉచితంగా అందించబడ్డాయి.సుమారు 200 మంది గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో డా. పి. విజయ్ కుమార్ చీప్ ఫిజీషియన్ మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు. ప్రజలకు బీపీ షుగరు హృదయ రోగాలు ఎందుకు వస్తాయి మరియు వాటి నివారణ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డా. సాకేత్, కె వెంకట కిషోర్, కే. లోకేష్, మరియు మెడికవర్ స్టాఫ్,నర్సింగ్ సిబ్బంది, మెడికల్ టీమ్, మరియు ఉపకార ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, మెడికవర్ హాస్పిటల్ మరియు ఉపకార ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసన కార్యక్రమం

**శిరివెళ్ల అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ గారిపై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ గౌ. మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి మండల ఇన్చార్జిలు మేకల దస్తగిరి మాదిగ, పెద్ద ఉసేని మాదిగ ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి , ఎం ఎల్ ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సిరివెళ్ల మండలంలో కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సుప్రీం కోర్ట్ సి జే ఐ బి ఆర్ గవాయ్ దళితుడు కావడం వలనే అహంకారంతో దాడి జరిగిందని, ఇది ఒక దళిత వ్యక్తి పై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యం పై, న్యాయవ్యవస్థ పై, రాజ్యాంగం పై జరిగిన దాడి గా బావిస్తూ ఈదాడికి పాల్పడ్డవారు వ్యక్తులైన వారిని ప్రోత్సహించిన శక్తులు ఎవరైనా వారికి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరక్కుండా ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేస్తూ సిరివెళ్ల మండల కేంద్రంలోని సొంత మార్కెట్ రహదారి నుండి స్థానిక తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీతో వెళ్ళి తహశీల్దారు వారికి వినతిపత్రం అదజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల ఇన్చార్జులు మేకల దస్తగిరి మాదిగ, పెద్ద హుస్సేన్ మాదిగ మండల అధ్యక్షుడు కే లక్ష్మీ నరసింహుడు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు వుడుపాకల నరసింహ మాదిగ గౌరవ అధ్యక్షుడు, డి బాలస్వామి, మాదిగ మండల



నాయకులు రవి మాదిగ, మా ముద్దు భాస్కర్ మాదిగ, ఆర్ గోపాల్ మాదిగ, మోషే మాదిగ, అన్నయ్య మాదిగ, హరి రాముడు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు.

..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్

**అక్టోబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 112 గాని, స్థానిక పోలీసు స్టేషన్ లో గాని సమాచారం అందించాలి. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టపాసుల విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో, వారికి కేటాయించిన ప్రాంతంలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. లైసెన్స్ పొందిన పర్మనెంట్ గోడౌన్ లు, లైసెన్స్ పొందిన పర్మనెంట్ షాపులు, లైసెన్స్ పొందిన టపాసుల తాత్కాలిక విక్రయ షాపులు తూచా తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. షాపుకు, షాపుకు మధ్య నిర్దేశించిన దూరం తప్పనిసరిగా పాటించాలి. ప్రతి టపాసుల విక్రయ షాపులోనూ నీరు, ఇసుక, అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా, తయారుచేసినా వాటిని వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుగుపుకోవాలని, టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సురక్షితంగా పండుగ జరుపుకునేందుకు చేయాల్సిన, చేయకూడని అంశాలను ఎస్.పి వివరించారు. అవి: 1. చిన్నారులు తల్లితండ్రుల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలి. 2. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలి. 3. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలి. 4. ముందుజాగ్రత్తగా బకెట్ లలో నీరు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్త వహించాలి. 5. లైసెన్స్ ఉన్న దుకాణంలోనే బాణాసంచా కొనుగోలు చేయాలి. బాణసంచా ప్యాకెట్ పై ముద్రించిన తయారీ తేది, ప్యాకెట్ పై తయారీదారు ముద్రించిన జాగ్రత్తలను పాటించాలి. 6. పెద్దలు టపాసులు కాల్చేటపుడు పిల్లలను దూరంగా ఉంచాలి. 7. ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అనుకోని ప్రమాదం జరిగి




గాయాలు అయితే తక్షణం సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి. 8. ఇంటిలోపల బాణాసంచా కాల్చకూడదు. 9. సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండి. 10. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరం. దయచేసి అలా కాల్చకండి. 11. ఆస్పత్రుల వద్ద బాణాసంచా కాల్చరాదని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రజలకు సూచించారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్ తెలిపారు

# - ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నామో, భావితరాలు గూగుల్ గురించి అలా మాట్లాడుకుంటాయి...

- గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువే...!
- గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడులు ఆంధ్రలో పెడుతుంది...!
- గూగుల్ ఆంధ్ర కు రావటం చంద్రబాబు, లోకేష్ లకు ఐటీ లో ఉన్న అనుభవానికి నిదర్శనం...!
- గూగుల్ డేటా సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ కి రావటంతో ప్రపంచం మొత్తం మనల్ని చూసి అసూయపడుతుంది...!
- అందరం కలిసికట్టుగా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి.
- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు నగరంలోని హరనాథపురంలో గల తన క్యాంపు కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ మన నవ్యాంధ్ర ప్రదేశ్ కు రావటం అత్యంత సంతోషకరమని అన్నారు. అందరం కలిసికట్టుగా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గూగుల్ ఆంధ్రకు వచ్చిందని గర్వపడాల్సింది పోయి వైసిపి నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. డేటా సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ కి రావటంతో ప్రపంచం మొత్తం మన రాష్ట్రాన్ని చూసి అసూయ పడుతుందని అన్నారు. అక్కడక్కడ వర్షానికి నీరు వచ్చి ఆగినా, వైసిపి నాయకులు దానిని టిడిపి తప్పిదమని చెప్పే పనిలో ఉన్నారని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ కు రావటం చంద్రబాబుకు లోకేష్ కు ఐటి రంగంలో ఉన్న అనుభవానికి నిదర్శనమని అన్నారు. దాదాపు కోటి ఇళ్లకు సరఫరా చేసే విద్యుత్తు గూగుల్ డేటా సెంటర్కు అవసరమని ఆ విద్యుత్తు ఇచ్చేందుకు ఆంధ్ర రాష్ట్రం సిద్ధంగా ఉందని అన్నారు. ఆదా నీ డేటా సెంటర్ వారు పోర్టుతో కలిపి 15000 కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టారని గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయంటే ప్రభుత్వంపై ఉండే నమ్మకమని అన్నారు. పరిశ్రమలు వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్తో వైజాగ్ సౌత్ ఈస్ట్ ఏషియా మొత్తానికి ఒక హబ్ గా మారనుందని అన్నారు. డేటా సెంటర్ ఆంధ్రకు రావటం వైసిపి నాయకుడు విమర్శలు చేసినంత సులభం కాదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వ ఉండబోతుందని పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటుందని నమ్మి నిర్ధారించుకుని గూగుల్ పెట్టుబడులు పెడుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలు ఇప్పటికే అభివృద్ధి చెంది ఉన్నాయని మనం రాయితీలు ఇచ్చి పరిశ్రమలను ఆకర్షించాలని అన్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేదని ఎప్పటికో కడతారన్న భావన ఉండేదని చంద్రబాబు వచ్చాక ఆ భావన పోయిందని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో రాజకీయ నాయకుల పిచ్చికూతలు ఎవరూ నమ్మవద్దని, చంద్రబాబు లోకేష్ల జీవితంలో ఇది ఒక మైలు రాయిలా నిలవబోతుందని అన్నారు. ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నారో భావితరాలు గూగుల్ గురించి మాట్లాడుకుంటాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధం చేసిన నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించారు. నేషనల్ హైవే కి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇక్కడికి వచ్చే వెహికల్స్ కు పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని రేపు ఎమ్మెల్యే నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వేలాదిమంది అభిమానులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని నవీన్ తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, భూపాలపట్నం ప్రసాద్, తూము కుమార్, ముండ్ర ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు,

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**బాపట్ల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరిగిన భార్య హత్య కేసులో నిందితుడు రావూరి వెంకట నారాయణ (33 సంవత్సరాలు) కు జీవిత ఖైదు మరియు రూ.8 వేల జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్,సెషన్స్ జడ్జి ఏ. భారతీ శుక్రవారం తీర్పు వెలువరించారు. 2021 డిసెంబర్ 31న నిందితుడు తన భార్య



మరియమ్మను అనుమానంతో కత్తితో దారుణంగా హతమార్చి, శవాన్ని పంటకాలువలో పడవేశాడు. మృతురాలి అల్లుడు రాచూరి ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు.అప్పటి అద్దంకి సీఐ ఎం. రాజేష్ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు పర్యవేక్షణలో, సంతమాగులూరు సీఐ కె. వెంకటరావు, ఎస్ఐ ఎం. పట్టాభిరామయ్య తదితరులు సాక్షులను కోర్టులో నిర్భయంగా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు ఇచ్చారు.కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వసుంధర మరియు వై. ప్రశాంత కుమారి నిందితుడిపై మోపిన ఆరోపణలను తగిన సాక్ష్యాలతో నిరూపించారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రాసిక్యూటర్లను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ అభినందించారు.న్యాయస్థాన తీర్పుతో బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని, ఇటువంటి తీర్పులు నేరస్థుల్లో భయం కలిగిస్తాయని ఎస్పీ తెలిపారు.

## 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.8,43,188 నగదు విలువగల చెక్కులు ఎమ్మెల్యే పితాని చేతులమీదుగా అందజేత.



**పోడూరు, అక్టోబర్ 17,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 25 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చేతులమీదుగా శుక్రవారం రూ. 8,43,188 నగదు విలువ గల చెక్కులను కొమ్ముచిక్కాల ఆఫీసు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో సీపీఆర్ శిక్షణ



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీపీఆర్ (గుండె-శ్వాస పునరుజ్జీవనం) శిక్షణ, అవగాహన కార్యక్రమం ఈ రోజు శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు గౌరవనీయులు హాజరయ్యారు. వారిలో: స్విమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కోశాధికారి జి.వి. సుబ్బారావు, దేవస్థానం విద్యా విభాగపు అధీక్షకులు సి. శివకుమార్, కళాశాల ప్రధానాచార్యులు ఉమాముద్దు బాల ఉన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ శిక్షణలో పాల్గొన్నారు. ప్రమాద సమయాల్లో సీపీఆర్ను ఏ విధంగా, ఏ పరిస్థితుల్లో, ఎంత సమయం పాటు చేయాలి అనే ప్రాణదాత నైపుణ్యాన్ని వైద్య నిపుణుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర సందర్భాలలో ఇతరుల ప్రాణాలను కాపాడే ప్రాథమిక చికిత్సా పద్ధతిపై విద్యార్థుల్లో అవగాహన పెరిగింది.

# దీపావళి తరుణంలో నియమ నిబంధనలు, జాగ్రత్తలు తప్పక పాటించాలి...







..దిశా నిర్దేశం చేసిన సీతారామపురం తహసిల్దార్ ఫజిహా, ఎస్సై జి. శివ క్రిష్ణారెడ్డి....!

**సీతారామపురం అక్టోబర్ 17(ప్రజాజ్యోతి న్యూస్)** దీపావళి పర్వదినమును పురస్కరించుకొని బాణసంచా అనుమతులు కేంద్రాలు, షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా తీసుకోవాలని జాగ్రతలు సీతారామపురం ఎస్సై జి.శివక్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజల భద్రత, శ్రేయస్సులో భాగంగా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై చట్ట ప్రకారం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.కొంతమంది అక్రమంగా లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను, వాటి తయారీ ముడి పదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాలలో నిల్వ చేయడం, మరికొంతమంది నివాస గృహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తు న్నట్లయితే అలాంటి వాటిని నేరంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని తెలుపుతూ బాణాసంచా విక్రయ నియమ నిబంధనలు గురించి మార్గ దర్శకాలు చేశారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటు చేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం శిక్షార్హులు అని పేర్కొన్నారు. బాణాసంచా విక్రయ లైసెన్స్ కలిగిన దుకాణదారులు మాత్రమే అమ్మకాలు చేయాలన్నారు. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట వ్యతిరేకమే అని తేల్చి చెప్పారు. లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటిస్తూ నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫజిహా మాట్లాడుతూ... 18 సంవత్సరాల లోపు పిల్లలను బాణసంచా విక్రయ పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించిన తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించిన దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత అన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా విక్రయాలు నిర్వహించాలన్నారు. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు శాఖ నియమ నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల సందర్భాలలో తక్షణ ఫైర్ డిపార్ట్మెంట్,పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు అక్రమ నిల్వ, విక్రయ నిబంధనలు పాటించకపోవడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

## పశు వైద్య శిబిరం..!



**సీతారామపురం అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రీయ గోకుల మిషన్ పథకం లో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి శాఖ వారి సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సీతారామపురం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం గర్భకోశ వ్యాధుల నివారణ గురించి ఉచిత పశువైద్య శిబిరమును నిర్వహించారు.పలువురు అధికారులు మాట్లాడుతూ...పశువులు ఆరోగ్యంగా ఉండటం వల్ల పశుసంపద పెరుగుతుంది అని పశు వైద్యులు పేర్కొన్నారు. ఈ శిబిరాలలో పశువులకు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి శాఖ విస్తరణ అధికారి డాక్టర్ డి శ్రీనివాసులు , ఉదయగిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ శశిధర్ , సీతారామపురం మండలం ఇన్చార్జి పశువైద్యాధికారి డాక్టర్ ఎస్ వి రాఘవేంద్ర, సంచార పశు వైద్య వాహనం యొక్క డాక్టర్ ఎర్రం నాయుడు , పశుసంవర్ధక శాఖ సహాయకులు, సిబ్బంది, పాడి రైతులు మరియు సర్పంచ్ దుగ్గయ్య, మాజీ సర్పంచ్ పిన్నిబోయిన రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు నాణ్యమైన వైద్యం



**బాపట్ల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. పీఎంఎస్ఎంఏ అమలుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ ద్వారా సురక్షిత ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు.బిపి, షుగర్, టీబీ, హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు ప్రతి గర్భిణీపై తప్పనిసరిగా చేయాలని సూచించారు. అలాగే, అల్ట్రాసౌండ్ యంత్రాలు ప్రతి మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్టు వైద్యులను అనుసంధానించాలని ఆదేశించారు.జిల్లాలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల ఒకసారి పిహెచ్సీ, సిహెచ్సీలలో స్వచ్ఛంద వైద్య సేవలు అందించే నిపుణులను ఆహ్వానించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గర్భిణీలకు అందించే దిశగా సమన్వయంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఏపీ వివిపి డాక్టర్ పద్మావతి, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, ఎన్‌హెచ్ఎం ప్రేమపావని తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ గా దాసరి రత్నరాజు

**నేడు పాలకొల్లు ఏఎంసీలో ప్రమాణ స్వీకారం**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు అక్టోబర్ 17 :** పాలకొల్లు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్ దాసరి రత్నం రాజు శనివారం పాలకొల్లు ఏఎంసీ కార్యాలయంలో వైస్ ఏఎంసీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బి.ఏ, బి. ఎల్ విద్యార్హత పొంది విద్యాభ్యాసం నాటినుండి తెలుగుదేశం పార్టీ పట్ల ఎనలేని అదృష్టం పొందిన సీనియర్ నాయకుడు దాసరి. ఆయన పేరులో ఉన్న రత్నరాజు టిడిపిలో తనకంటూ ఒక ప్రత్యేకతను, నిబద్ధత అంకితభావంతో పార్టీ కోసం పని చేసే రత్నం ఆయన. 1996లో ఎంపీపీగా ఎన్నికై, ఆయన సతీమణి దాసరి మిస్సమ్మ గ్రామ సర్పంచిగా ఐదేళ్ల పాలనలో గ్రామంలో వారి చేని అభివృద్ధి అంటూ లేదు. రహదారులు, సిమెంటు రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడీ భవనాలు వైద్యశాల, స్వచ్ఛమైన తాగునీరు, కాలనీల నిర్మాణం, పెద్దపేట, చాకిరేవుగుంట కాలనీలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు చెయ్యని పని అంటూ తమకు లేదని మాజీ సర్పంచి పాలవలస తులసిరావు తెలిపారు. నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ గా ఆచంట నియోజకవర్గం ఉండగా దాసరి రత్నరాజు రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ వచ్చినట్లు వచ్చే మిస్సయింది. ఒకసారి లేడీస్ రిజర్వేషన్ తో, టిడిపి సిపిఎం పొత్తుతో మరో శాసనసభ టికెట్ ను కోల్పోయారు. అయినను టిడిపిలో ఏమి వచ్చిన ఏమి కోల్పోయిన పార్టీ ప్రతిష్టకు బలోపేతానికి కృషి చేస్తూనే ఉన్నారు. అదే రత్నరాజు సహనానికి నిదర్శనం. దాసరి రత్నరాజు సేవాసక్తిని గుర్తించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు ఏఎంసి చరిత్రలో బీసీలకు చైర్మన్ పదవి అందని ద్రాక్షగా ఉన్న పరిస్థితుల్లో చైర్మన్ పదవికి బీసీ సామాజిక వర్గం నుండి కోడి విజయభాస్కర్ ను, వైస్ చైర్మన్ పదవికి ఎస్సీ సామాజిక వర్గం నుంచి జిన్నూరుకు చెందిన దాసరి రత్నరాజును ఎంపిక చేయడం మంత్రి రామానాయుడు దీర్ఘ దృష్టికి, పార్టీ పటిష్టతకు నిదర్శనం. ఈ సందర్భంగా దాసరి రత్నరాజు మంత్రి నిమ్మల రామానాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏఎంసీ పదవి రావడానికి కృషి చేసిన పార్టీలోని ప్రతి నాయకునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ది

## అభివృద్ధి దిశగా నందిరాజు తోట ఎమ్మెల్యే



**బాపట్ల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. నందిరాజు తోట నుంచి జిబిసి రోడ్డుకు కలుపుతున్న కనెక్టివిటీ రోడ్డును రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. శుక్రవారం నందిరాజు తోట శివాలయం సమీపంలో రోడ్డుకు శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తరువాత ఆయన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతపై ప్రతి గ్రామం ఆదర్శంగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ తో పాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపవరం, శ్రీనివాసాపురం గ్రామాలల్లో శుక్రవారం నాడు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం లచే లార్వా ఫీవర్ ఇంటింటి సర్వే చేయించి దోమల ద్వారా వ్యాపించు వ్యాధులపై ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు జ్వారాలు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు వ్యాధులపై అవగాహన కల్పించారు. ముందు జాగ్రత్త చర్యగా దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కలిగి వుండాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గౌస్ బాషా, హెల్త్ అసిస్టెంట్ ఖాసిం ఆశా కార్యకర్తలు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు మిగతా పాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సి రాఘవులు కన్నుమూత.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. కొట్టి రామం. రిపోర్టర్. అక్టోబర్ 17.** పాలకొల్లు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సి. రాఘవులు (88) వయోభారంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ప్రభుత్వ వైద్యునిగా సేవలంధించిన ఆయన పదవీ విరమణ అనంతరం కాంగ్రెస్ నాయకునిగా 1999-2004 వరకు పాలకొల్లు మున్సిపల్ కౌన్సిలర్ గా పదవి చేపట్టారు. ప్రస్తుతం పాలకొల్లు ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. రాఘవులు మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రముఖులు తమ సంతాపాన్ని తెలిపారు.

## ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్:

**ఎమ్మెల్యే వసంత**



**జి.కొండూరు:(అక్టోబర్ 17,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని చెక్కులు ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు.రెడ్డిగూడెం మండలంలోని ఒకరికి రూ.30, 028లు, మైలవరం మండలంలోని ఏడుగురికి రూ.3,45,533లు, జి.కొండూరు మండలంలోని నలుగురికి రూ.2,17,543లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఐదుగురికి రూ.3,07,667లు, విజయవాడ రూరల్ మండలంలోని ఆరుగురికి రూ.4,61,883లు మొత్తం రూ.13,62,654లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.
ఇవికాక మరో 27 మందికి రూ.55,79,076లు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర నాయకులు హై కోర్టు న్యాయవాది పురుషోత్తమ రెడ్డి



**నందవరం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో బిజెపి కార్యాలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి. అనంతరం దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ పురుశోత్తమ రెడ్డికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధి గురించి మరియు బిజెపి కార్యకర్తల సమస్యల పరిష్కరం విషయాలు చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్, మాజి సర్పంచు రామన్న గౌడు, బిజెపి మాజీ మోర్చా అద్యక్షుడు కె శివ, దేశాయ్ యూత్ సభ్యులు మరియు బిజెపి కార్యాకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**రుద్రవరం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా2 వ శనివారం అనివార్య కారణాల వలన షట్ డౌన్ చేయలేదు కనుక నేడు 18-10-2025 వ తేదిన 3వ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# వైసీపీ నేతలు విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయి.

**ఎందుకంటే జగన్, జోగి ఎన్నో తప్పులు చేశారు.!**
**తెలుగుదేశం పార్టీ నాయకులు అంకెం సురేష్!**

**జి.కొండూరు:( అక్టోబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ శుక్రవారం పత్రికా ముఖంగా మాట్లాడతూ....జగన్మోహన్ రెడ్డి, జోగి రమేష్ లకు సత్యశోధన పరీక్షలు చేసేందుకు వారి జీవిత కాలం సరిపోదని,వాళ్ళు చేసిన తప్పులు ఎన్నో ఉన్నందున ఉన్న పరీక్షలు ఎదుర్కోవడానికి ఈ ఒక్క జీవిత కాల సమయం వాళ్లకు చాలదని అంకెం సురేష్ విమర్శించారు.అలాగే వైసీపీ నేతలు విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అప్పట్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలిస్తే సంక్షేమ పథకాలు అన్ని నిలిచిపోతాయని అప్పట్లో ఓటర్లను బెదిరించి, వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారన్నారు.జోగి రమేష్ నకిలీ మద్యం వ్యవహారంలో తప్పులన్నీ చేసి నేను బీసీ నాయకుడిని అంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.జోగి లాంటి కుట్రపూరిత రాజకీయాలు చేసే వ్యక్తులను బీసీలు క్షమించరన్నారు.అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో తమపై తప్పుడు కేసు పెట్టినప్పుడు ఇదే బీసీ నేత జోగి రమేష్ కానీ, జోగి రాము కానీ ఏమైపోయారని ప్రశ్నించారు.ఇప్పుడు ఇబ్బందులు వస్తే బీసీలు, ఎస్సిలు, రంగా అభిమానులు జోగికి గుర్తుకు వచ్చారని అన్నారు. నకిలీ మద్యం విషయంలో జోగికి ఉచ్చు బిగిసే సరికి కులాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా? అని ప్రశ్నించారు. బీసీలకు వైకాపా హయాంలో ఎంతోమందికి అన్యాయం జరిగిందని, అప్పట్లో మంత్రిగా ఉండి కూడా జోగి ఏనాడూ బీసీలకు జరిగిన అన్యాయాన్ని కనీసం ప్రశ్నించలేదన్నారు.కులాలను



రెచ్చగొడితే జోగి రమేష్ కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తారని అతను భావిస్తున్నాడేమో కానీ....జోగి కోసం ఇక్కడ త్యాగాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేసేవాడు ఎవ్వరూ లేరన్నారు. ఇతని వక్రబుద్ధి మైలవరం నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టే ఇక్కడ ఓడించగా, తర్వాత జోగి రమేష్ పెడనలో కొత్త మోజులో గెలిచాడన్నారు.ఆపై అక్కడ కూడా గెలిచే అవకాశాలు లేక పెనమలూరులో పోటీకి దింపితే ఇక్కడ జోగిని తరిమికొట్టారన్నారు.కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో ఎంతో పకడ్బందీగా చట్టప్రకారం అన్ని చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు దీనిపై వెంటనే స్పందించి తగు ఆదేశాలు ఇచ్చారన్నారు.ఎటువంటి లోపభూయిష్ట చర్యలు లేకుండా అక్రమాలకు పాల్పడిన నాయకులను, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేశారని,గతంలో వైసీపీ హయంలో కల్తీ మద్యం మరణాలు సంభవిస్తే అప్పటి ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపట్టలేదన్నారు.ఇకనైనా బుకాయించకుండా చేసిన తప్పులు ఒప్పుకుని, నిజాలు ప్రజలకు చెప్పాలని జోగికి, వైసీపీ నేతలకు అంకెం సురేష్ సూచించారు.

## ఏపీ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నాగ శేషు కుమారి..



**కాకినాడ జిల్లా అక్టోబర్ 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా కొట్టేటి నాగ శేషు కుమారిని నియమించినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నగళ్ళ ఉదయ్ కుమార్ తెలిపారు. శేషు కుమారి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామానికి చెందినవారు.. ఈమె గతంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొడక్షన్ ఫోరం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా, ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం స్టేట్ స్టీరింగ్ అండ్ మానిటరింగ్ సభ్యురాలుగా సేవలు అందించారు. ఆమె సేవలను మరింత విస్తరింప చేయాలని ఆమెకు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ తెలిపారు. నూతనంగా నియమితులైన రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శేషు కుమారి మాట్లాడుతూ తనకు రాష్ట్ర కమిటీ తనపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతకు నూటికి నూరుపాళ్ళు న్యాయం చేస్తానని, వినియోగదారుల హక్కుల పట్ల ఎల్లప్పుడూ సంస్థ నియమాలకు లోబడి పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మధ్యకాలంలో తగ్గించిన జిఎస్టి రేట్లు సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చూడవలసిన బాధ్యత మన సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.. అలాగే విక్రయశాలల్లో వినియోగదారులకు అర్థమయ్యే విధంగా జిఎస్టి కి ముందు రేట్లు జీఎస్టీ తగ్గించిన తర్వాత నిర్ణయించిన రేట్లు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలని, వాటిని పరిశీలించవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా నియమితులైన శేషు కుమారీని కమిటీ సభ్యులు, పలువురు అభినందించారు.

## పత్రికా స్వేచ్ఛపై దాడులను ఆపాలి

**ఏపీయూడబ్ల్యూజె యూనియన్ నాయకులు వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, జానీ**







**బద్వేల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** సోదాల పేరుతో పోలీసులు పత్రిక స్వేచ్ఛపై చేస్తున్న దాడులను ఆపాలని బద్వేల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాలవారు కోరారు. శుక్రవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయంలో సీసీ కి వినతి పత్రాన్ని అందజేశారు. సాక్షి హైదరాబాద్ కార్యాలయం పై సోదాల పేరుతో దాడులు చేయడం, ఎడిటర్ ధనుంజయ రెడ్డికి, నెల్లూరు బ్యూరోకు నోటీసులు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా విలేకరులు ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు, న్యూస్ ఛానళ్లు ప్రజా సమస్యలపై ఎంతో బాధ్యతతో పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా విలేకరులు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వాలు తమ తప్పులను ప్రజలకు తెలిసేలా బహిర్గతం చేస్తున్నాయనే అక్కసుతో తప్పుడు కేసులు బనాయించడం, సోదాల పేరుతో దాడులు చేయడం, నోటీసులు ఇచ్చి బెదిరించడం శోచనీయమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేవేనని తెలిపారు. ఇప్పటికైనా పత్రికా స్వేచ్ఛపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకేశంపల్లె వెటర్నరీ డాక్టర్ను సస్పెండ్ చేయాలి

**- ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం డిమాండ్**




**బద్వేల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలంలోని చిన్నకేశంపల్లె లో వెటర్నరీ డాక్టర్ గా పనిచేస్తున్న లక్ష్మీనరసయ్య సరిగా విధులకు రాకుండా ప్రజలకు సరిగా స్పందించకుండా కొన్ని వందల మూగ జీవాల మృతికి కారణమయ్యాడని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ అధ్యక్షులు మునిరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు మండలంలోని చిన్నకేశంపల్లి మరియు తిరువెంగళపురం గ్రామాల్లో వెటర్నరీ డాక్టర్లుగా పనిచేస్తున్న ఎం లక్ష్మీనరసయ్య, పవన్ కుమార్ లు విధులకు రాకుండా పశువైద్యశాలలకు తాళాలు వేసి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్న వెటర్నరీ డాక్టర్లను మరియు సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని గత పది రోజులుగా వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ పశువైద్యశాల ఏడి విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గారు వెంటనే చిన్న కేశంపల్లి మరియు తిరువెంగళపురం రెండు గ్రామాల పశువైద్యశాలలను సందర్శించి గ్రామ ప్రజలతో చర్చించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి మూగజీవాల చావుకు కారణమైన డాక్టర్లను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్, వెంకట్ లు పాల్గొన్నారు.

## లోలుగు లో చెరువు గర్భంలో ఆక్రమణలు కూల్చివేత

**- గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత**

**- ఆక్రమణలు కూల్చివేయాలని బాధితుల డిమాండ్**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** మండలం లోలుగు గ్రామంలో చెరువు గర్భంలో ఆక్రమణలను రెవెన్యూ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆక్రమదారులు మధ్య వాగ్దోపవాదనలు జరిగాయి. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే లోలుగు గ్రామంలో 111 సర్వే నెంబర్ లో 5.44 ఎకరాల్లో కూర్మగుండం చెరువు ఉంది. అందులో సుమారు 25 సెంట్లలో 17 మంది షెడ్ నిర్మాణంతో పాటు కొంత భాగం ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. చెరువు గర్భం ఆక్రమణ పై గ్రామానికి చెందిన కొంతమంది పొందూరు తహసీల్దార్ కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు . కలెక్టర్ ఆదేశాలతో 6 నెలలు క్రితం పొందూరు రెవెన్యూ అధికారులు ,సర్వే అధికారులు సర్వే నిర్వహించారు . ఈ సర్వే లో 17 మంది 25 సెంట్ల స్థలం ఆక్రమించినట్లు గుర్తించి వారికి పొందూరు తహసీల్దార్ ఆర్ వెంకటేష్ 17 మంది ఆక్రమణదారులకు ఆక్రమణలు తొలగించాలని రెండు నెలల క్రితం నోటీసులు జారీ చేశారు. దీనిపై స్పందన లేకపోవడంతో శుక్రవారం పోలీసుల సమక్షంలో ఆక్రమణలను తొలగించారు. ఈ సమయంలో ఆక్రమణ దారులు తాము ఈ స్థలాలను 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామని ఎలా తొలగిస్తారంటూ అధికారులను నిలదీశారు. గ్రామంలో చెరువు గర్భాలలో ఆక్రమ నిర్మాణాలు ఉన్నాయని వాటిని తొలగిస్తారా అని నిలదీశారు. ఈ సమయంలో అధికారులు , బాధితుల మధ్య వాగ్దోపవాదాలు చోటుచేసుకున్నాయి. తమ విధులకు అడ్డుపడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ , సి. ఐ సత్యన్నారాయణ ఆక్రమణ దారులను హెచ్చరించారు. ఈ ఆక్రమణల కూల్చివేతలో ఎస్. ఐ లు వి సత్యన్నారాయణ , జి బాలరాజు ,సర్వేయర్ గణపతి సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.



**సీతారామపురం అక్టోబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుర్రపల్లి 33 నుంచి సీతారామపురం వైపుగా వస్తున్న విద్యుత్ స్తంభాల చుట్టూ ఉండే కంప చెట్లను తొలగించటానికి మరియు ఉపకేంద్రంలో లైన్లు మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు విద్యుత్ అవసరాలను ముందుగానే తీర్చుకోవాలన్నారు.

## కలివెల పాలెం లో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమము..




**నెల్లూరు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు రూరల్ మండలం కలవల పాలెం గ్రామంలో నెల్లూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వెండి చర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలవరిపాలెం గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెండి చర్ల వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ..... ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గ్రామ పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు గ్రామానికి దరిదాపులా రాకుండా ఉంటాయని తెలిపారు. అందుకని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రార్థనకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి జె. మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో జే.రమేష్, సొసైటీ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రీన్ రాయబారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు నందు తప్పుగా నమోదైనటువంటి పేరు మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది

**అనంతపురం జిల్లా ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 17** అనంతపురం జిల్లా నార్పల మండలం కేసేపల్లి గ్రామం డోర్ నెంబర్ 1/588 ఎస్సీ కాలనీ నివాసి అయినటువంటి నేను అనగా మీసాల రవి మీడియా ముఖంగా మాట్లాడుతూ తన కుమారుడు మీసాల అయాన్ 17-12-2020 తేదీన జన్మించగా జనన ఆధార్ కార్డ్ నందు మీసాల అయాన్ పేరుకి బదులుగా మీసాల జితేంద్ర అని తప్పుగా నమోదవ్వడం జరిగినది కావున తప్పుగా నమోదయినటువంటి పేరును సరి చేసుకొనుట కొరకై ఈ రోజున అనగా 15-10-2025 తేదీన అభ్యర్థన పొందుపరిచడం జరిగినది.

## టిటిడి ఎస్టీ ఎంప్లాయీస్ లైసన్ ఆఫీసర్గా హరింద్రనాథ్ బాధ్యతల స్వీకరణ



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుమల తిరుపతి దేవస్థానముల (టిటిడి)లో పనిచేస్తున్న షెడ్యూల్ తెగల (ఎస్టీ) ఉద్యోగుల సంక్షేమం కోసం ఎస్టీ లైసన్ ఆఫీసర్గా ఉప కార్య నిర్వహణ అధికారి (డిప్యూటీ ఈవో) హరింద్రనాథ్ శుక్రవారం తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా, టిటిడిలోని షెడ్యూల్ తెగల ఉద్యోగులు ఏకగ్రీవంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.హరింద్రనాథ్ నియామకం తమ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని ఉద్యోగులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నియామకం ద్వారా ఎస్టీ ఉద్యోగుల సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని, వారి సంక్షేమం మరింత మెరుగుపడుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరింద్రనాథ్ మాట్లాడుతూ తన పై అవకాశం కల్పించిన టిటిడి అధికారులకు ఉద్యోగస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## మైనర్ యువతిని తల్లిదండ్రుల చెంత చేర్చిన చీరాల శక్తి బృందం




**బాపట్ల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వ్యక్తిగత కారణాలతో ఇంటి నుండి బయలుదేరిన మైనర్ యువతి చీరాల కోట్ల బజారులో తిరుగుతున్న మైనర్ బాలికను గుర్తించిన శక్తి బృందం సమయస్ఫూర్తిగా స్పందించి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సిబ్బందిని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అభినందించారు.చీరాల 1టౌన్ సీఐ సూరేపల్లి సుబ్బారావు, ఉమెన్ ఎస్సై రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో ఇలాంటి తొందరపాటు నిర్ణయం మరియొకసారి తీసుకోకుండా, బాలికతో సామరస్యంగా మాట్లాడి పరిస్థితిని అర్థం చేసుకొని ధైర్యం చెప్పారు, అనంతరం బాలికకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇంటికి పంపించారు.ఉమెన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ చర్యపై ప్రజలు ప్రశంసలు కురిపించారు.చిన్న కారణాలతో ఇంటి నుండి బయటకు రావడం సరికాదని, యువత తమ భద్రతను ప్రాధాన్యంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com